# ఐక్య ఉపాధ్యాయ

సంపుటి 3 ★ సంచిక 5        మే 1977



గాడిద బరువు!

బుర్రకు ఎరువు!

భావికి కరువు!

ఏదీ తెరువు?

రు. 1

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

The Largest Circulated Telugu Educational Monthly

# సంపాదక లేఖలు

## ఇదేం వివక్ష?

1. జూనియర్ తెలుగు పండిట్
   యస్. యస్. సి. + ఓరియంటల్ టైటిల్ + పండిట్ ట్రయినింగ్ స్కేలు : రు.290
2. పి. ఇ. టి.
   యస్.యస్.సి + పి.ఇ టి.ట్రయినింగ్ స్కేలు: రు.290
3. క్రాఫ్టుటీచరు
   యస్.యస్.సి + క్రాఫ్టుహైయర్ + టి టి సి. స్కేలు : రు. 290
4. డ్రాయింగుటీచరు
   యస్.యస్.సి. + డ్రాయింగు హైయర్ + ట్రయినింగు స్కేలు : రు. 250

— డ్రాయింగ్ టీచర్ల స్కేలులో యీ వివక్షత దేనికి ?

— ఐ. వెంకటేశ్వరరావు, నాయుడుపేట.

## పాఠశాలల వేసవి శెలవులు పెంచాలి

మన రాష్ట్రప్రభుత్వం 76-77 పాఠశాల సంవత్సరంలో బడి దినాలసంఖ్య 220 నుండి 240 కి, కాలం 5-30 గంటల నుండి 6 గంటలకు పెంచింది. ఉపాధ్యాయ సంఘాల, విద్యావేత్తల తీవ్రాందోళన ఫలితంగా తిరిగి పూర్వపు పద్ధతి పునరుద్ధరిస్తూ ప్రకటించారు కాని ఆర్డర్లివ్వటంలో జాప్యం ఫలితంగా 7వ తరగతి కామన్ పరీక్షలు 28-4-77 నుండి 4-5-77 దాకా నిర్వహించారు. కొన్ని జిల్లాలలో 6, 8, 9, తరగతుల పరీక్షలుకూడా ఆ తేదీల లోనే జరిగాయి. ఫలితంగా టీచర్లు 4-5-77 నాటికి 250 రోజులు పనిచేసి మళ్ళీ 8 వ తరగతి పరీక్ష పేపర్లు దిద్దు అదనపు పనికి పోవలసివచ్చింది.

ఈ విధంగా ప్రభుత్వ ఆర్డర్ల జాప్యంవల్ల అదనంగా పని చేసిన కాలానికి ఎరెండ్ లీవు మంజూరు చేయటంగాని లేదా వేసవి శెలవుల కాలాన్ని పొడిగించటంగాని చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఉపాధ్యాయ సంఘాలు ఐక్య ఆందోళనద్వారా దాన్ని సాధింపవలసిందిగా కోరుతున్నాను.

— కె. యస్. సాల్మన్‌రాజు, రాజమండ్రి.

## నిర్బంధ రిటైర్‌మెంటు కారణంగా నిండు ప్రాణం బలి

అనంతపురంజిల్లా చెన్నేకొత్తపల్లి సమితికి చెందిన శ్రీ సి. ఆదిసుబ్బయ్యగారు 1976 జనవరి 1 న నిర్బంధ రిటైర్‌మెంటుకు గురిఅయ్యారు. హైయర్ గ్రేడ్ ఉపాధ్యాయుడు-గంపెడంత సంసారం-

# పాఠకుల అభిప్రాయాలు

పత్రిక సర్వజనాదరణపాత్రంగా వర్ధిల్లుతున్నది. మార్చినెల ముఖచిత్రం, వ్యాఖ్యానం పరిస్థితికి ప్రతిబింబంగా ఉన్నాయి.

— వై. వెంకట్రావు, వేడంగి.

'మనమూ - మన ఆరోగ్యం, శీర్షిక ఎంతో ఉపయోగకరంగా ఉన్నది. వడదెబ్బకై తీసుకోవలసిన జాగ్రత్తలు వచ్చేలా చూడండి — యమ్. డి. అబ్దుల్ సత్తార్, పెదపరిమి.

ఏప్రిల్ సంచిక కార్టూన్ 'అభినవ గజేంద్రమోక్షం' అర్థవంతంగా ఉంది. — బి. జి. కుటుంబరావు, దొంకరాయి.

ఏప్రియిల్ సంచికలో 'ఎన్నికల వంతెన' మినీకథ వాస్తవ ప్రతిబింబం. — చంద్రమౌళి వెంకటశాస్త్రి, వడ్డిలంక.

మార్చినెల ముఖచిత్రం అస్తవ్యస్త విద్యావిధానంయొక్క అచ్చమైన ప్రతిబింబం. వివిధ శీర్షికలతో ప్రయోజనకరంగా పత్రికను రూపొందిస్తున్నందుకు ధన్యవాదాలు.

— కోట దేవదానం, సున్నంవారిగూడెం.

ఏప్రియల్ సంపాదకీయాలు 'సముచిత వైఖరి, సక్రమ విధానం' కార్యకర్తలకు చక్కటి గైడ్‌లైన్స్ ఇచ్చాయి. సోదర సంఘాలయెడ, ఐక్యసంఘటనలయెడ యు.టి.యఫ్. దృక్పధాన్ని వివరించి చైతన్యపరచాయి.

— కె జనార్ధనరావు, అవనిగడ్డ.

---

పెండ్లి కెదిగిన పిల్లల బాధ్యత-జీతమే ఆధారం-పై రిటైర్‌మెంటుతో గుండె పోటుకు గురయ్యాడు. పస్తులతో ఆరోగ్యం కాపాడుకోలేక కృంగికృశించి 8-4-77న ఆలుబిడ్డల్ని నట్టేటముంచి మరణించాడు. ఆయన ఉద్యోగంచేస్తూ మరణించిఉంటే పదివేలు కుటుంబ సంక్షేమ నిధి అందిఉండేది. నిర్బంధ రిటైర్‌మెంటు కారణంగా ఆ సహాయ నిధికూడా రాలేదు. అత్యవసర పరిస్థితి రద్దయింది గనుక .. ఆ కాలంలో నిర్బంధ రిటైర్‌మెంటు జి. ఓ. వలన నష్టపడినవారందరికీ శిక్షల్ని రద్దుచేసి, మరణించిన తేదీవరకు ఉద్యోగంలో ఉన్నట్టు గుర్తించి కుటుంబ సంక్షేమనిధి స్కీము అన్వయించునట్లు చూడాలనీ, దానికి అన్ని ఉపాధ్యాయసంఘాలూ, ఉపాధ్యాయప్రతినిధులూ కృషిచేసి పై టీచర్ యొక్క అభాగ్య సంసారాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను.

— బి. వెంకట సుబ్బయ్య, కుంటిమద్ది.

## పెండ్లి కానుక

అవనిగడ్డ సమితికిచెందిన కోటగిరిలంకలో చి॥ సామ్యేలు జాన్, చి॥ సౌ॥ నాగమల్లేశ్వరి వివాహ సందర్భాన వరుని తలిదండ్రులు కొల్లాబత్తిని శౌరి, విజయరోజమ్మ యు. టి. యఫ్. కు రు 10లు కానుకయిచ్చారు. నూతన దంపతులకు మా శుభాకాంక్షలు!

IUVOIA125

IKYA UPADHYAYA

Life Subscription 116-00
Yearly „ 10-00
Single Copy 1-00

Ikya Upadhyaya
Akulavari Street,
Vijayawada-2

ఐక్య ఉపాధ్యాయ

సంపాదక వర్గం :
మైనేని వెంకటరత్నం
(ప్రధాన సంపాదకుడు)
నాదెళ్ళ సీతారామాచారి
కోడూరు నారాయణరావు
అప్పారి వెంకటస్వామి
మోతుకూరు నరహరి

సంపుటి 3 మే 1977 సంచిక 5

## సంపాదకీయం

# నిర్బంధ డిపాజిట్ పథకం

జనతా కేంద్రప్రభుత్వం నిర్బంధ డిపాజిట్ పథకాన్ని రద్దుచేస్తూ మే 9న ఒక ఆర్డినెన్స్ జారీచేసింది. దాని ప్రకారం 1977 మే నెల జీతంనుంచి యీ పథకంకింద మినహాయింపు లేవీ వుండవు.

— దానికి ఉపాధ్యాయవర్గం తరపున మా హర్షామోదాల్ని వెల్లడిస్తున్నాం.

అయితేపూర్వం మినహాయించిన మొత్తాలను ఇదివరకు చెల్లిస్తున్నట్లు వాయిదాలలో చెల్లింపమనీ, ఆ డబ్బు ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో జమచేస్తామనీ, ఆఖాతా లేకపోతే ఆ మొత్తాల్ని నగదు రూపంలో చెల్లిస్తామనీ, నిర్బంధ డిపాజిట్ పథకంకింద చెల్లింపవలసిన పాత బకాయీలేవైనావుంటే అవిరద్దవుతాయనీ కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ ఆ పథకం గురించి వివరించింది.

— 'పొదుపు' పేరుతో ఉద్యోగుల నోళ్లుగొట్టి స్తంభింపజేసిన ఆ డబ్బు మళ్ళీ ప్రావిడెంటుఫండు ఖాతాకింద జమపెట్టటం సబబుకాదనీ, దాన్ని పూర్తిగా ఉద్యోగులకు చెల్లించాలనీ ఈ సందర్భంలో డిమేండ్ చేస్తున్నాం.

1974లో కాంగ్రెస్ ప్రభుత్వం 'నిర్బంధ డిపాజిట్ పథకం' పేరిట అదనపు వేతనాల స్తంభన చట్టాన్ని రూపొందించి ఉద్యోగులపై రుద్దింది.

పేరుకు అది నిర్బంధ పొదుపు చట్టం

ఆచరణలో కార్మికుల, ఉద్యోగుల జీతభత్యాలను స్తంభింపజేసే నిరంకుశ 'వేతన స్తంభన చట్టం.'

పెరిగేధరల్తో, చాలీచాలని జీతాల్తో, జీవన ప్రమాణాలు పడిపోయి... ఋణాల పాలవుతున్న ఉద్యోగ వర్గాలమీద నిజంగా అది అశని పాతచట్టం.

పోరాడి సాధించుకొన్న అదనపు జీతభత్యాలను బిగబట్టే దారుణచట్టం.

—అందువల్లనే దీన్ని రద్దుచేయాలని దేశంలోని అశేష కార్మికవర్గంతోపాటు ఉద్యోగవర్గంకూడా గతమూడు సంవత్సరాలుగా పోరాడుతూ వచ్చింది.

ఈ చట్టంద్వారా ద్రవ్యోల్బణాన్ని అరికడతామని గత ప్రభుత్వం బూటకపుకారణాన్ని వల్లించింది. ఆ నోట్ల ముమ్మరాన్ని అరికట్టే పేరుతోనే ఉద్యోగులకు చెల్లింపవలసిన్న రు. 780కోట్లు మళ్ళీ పి. యఫ్ ఖాతాకింద జమపెడతామని... ఆడబ్బును స్తంభింపజేయటానికి ప్రస్తుత ప్రభుత్వం కూడా పూనుకొని పూర్వపు వాదనల్నే పైకి తెస్తున్నది.

ప్రభుత్వ దివాళాకోరు ఆర్థిక విధానాలే నోట్ల ముమ్మరానికి అసలు కారణాలు. లోటు బడ్జెట్‌లూ... వాటిని పూడ్చటానికి విపరీతంగా కరెన్సీ గుద్ది చెలామణీలో పెట్టటం... గుప్తధనాన్ని అరికట్టలేకపోవటం... నిత్యజీవితావసరవస్తువులపై ఎక్సైజు పన్నులు ఇష్టంవచ్చినట్లు పెంచటం ఇవీ నోట్ల ముమ్మరానికి, ధరలు పెరగటానికీ అసలు కారణాలు.

వాటిని అరికట్టాల్సిందిపోయి, ఉద్యోగుల డబ్బు స్తంభింపజేయటం రోగంఒకటైతే మందు మరొకటి వేయటంఅవుతుంది.

అసలు యీ వేతనాలూ-ధరలు - ఆదాయాలకు సంబంధించి మనకొక జాతీయ విధానమంటూ లేదు. దానికి తగిన ఆర్థిక వ్యవస్థ కూడా లేదు. అందువలనే ఎప్పటికప్పుడు స్వల్పాదాయ వర్గాల జేబులు కత్తిరించటమే జాతీయ విధానంగా ముప్ఫైయేళ్ళ కాంగ్రెస్ పాలనలో చెలామణీ అవుతూవచ్చింది.

అధిక ఆదాయపరులైన గుత్తవ్యాపార వర్గాలను అదుపు చేయలేక, వారికి కూడా యీ పథకం వర్తింప జేసినట్లు భ్రమలుకల్పించి అత్యధిక సంఖ్యాకులైన స్వల్పాదాయ వర్గాలు పొదుపు చేయాలని గోళ్ళూడగొట్టి పుచ్చుకొనే చట్టాన్ని గత ప్రభుత్వం అమలులోకి తెచ్చింది.

గడచిన మూడేళ్ళుగా ఉద్యోగ వర్గాలను యమయాతనలు పెట్టిన అనేకాందోళనలకు కారణమైన ఈ చట్టాన్నిజనతా ప్రభుత్వం రద్దు చేసింది. అదిహర్షణీయమే.

కాని ఒక్కసారేడిపాజిట్లన్ని విడుదలచేస్తే ద్రవ్యోల్బణం రెట్టింపు అవుతుందనే వాదన సమంజసమైనదికాదు. కాన స్తంభింప జేసిన ఆ సొమ్మంతా తిరిగి ఉద్యోగుల కివ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

ఆ రూపంలో నిజవేతనాల విలువ పడిపోయి, జీవన వ్యయం విపరీతంగాపెరిగి, దినదినగండంగా బ్రతుకులీడుస్తున్న ఉద్యోగవర్గాలకు తోడ్పడవలసిందిగా కోరుతున్నాం.

# వార్తా ప్రపంచం

**పాట్నా:** రాష్ట్రంలోని ప్రభుత్వేతర ఉన్నత పాఠశాలలన్నింటినీ ప్రభుత్వ యాజమాన్యంలోనికి తీసుకోవడానికి తాము అంగీకరించినట్లు బీహార్ విద్యామంత్రి డా॥ రామరాజ్ సింగ్ పాట్నాలో ప్రకటించారు. ఈ విషయమై బీహార్ సెకండరీ ఉపాధ్యాయులకు ప్రభుత్వానికి ఏప్రిల్ 15న ఒక ఒప్పందం కుదిరినట్లుకూడ ఆయన తెలిపారు.

—దక్కన్ క్రానికల్ 26-4-77

(26న ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు. రాజీనామాకు కారణాలు తెలుపలేదు.)

—దక్కన్ క్రానికల్ 27-4-77

* * *

**త్రిపుర:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, మధ్యతరగతి ఉద్యోగులతో ఏర్పడిన సమన్వయ కమిటీ నాయకత్వాన ఏప్రిల్ 6వ తేదీ సాయంకాలం రాజధాని అగర్తలాలో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. అత్యవసర పరిస్థితిలో అనేక బాధలకు గురైనవారు కొత్త మంత్రి వర్గానికి తమ మద్దతును ప్రకటిస్తూను, గత ప్రభుత్వం తమకు చేసిన అన్యాయాలను తొలగించ వలసిందిగా కోరుతూను ఈ ఊరేగింపును నిర్వహించారు. ఊరేగింపు ప్రారంభంనుండి వర్షంపడుతూనేఉంది క్రమంగాఉధృతమైంది కూడా అయినా ఊరేగింపులోనివారు చెదిరిపోకుండా ముఖ్యమంత్రి శ్రీ పి. కె. దాస్, ఆర్థిక మంత్రి శ్రీ కృపేన్ చక్రవర్తి తమ ప్రసంగాలు పూర్తి చేసేవరకు ఉన్నారు.

గత ప్రభుత్వం చేపట్టిన ప్రజావ్యతిరేక, ఉద్యోగి వ్యతిరేక కార్యక్రమాలను నిర్మూలించటానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఉద్యోగులు కూడా తమ ప్రజాతంత్ర పోరాటాలను కొనసాగిస్తూనే వుండాలని మంత్రులు కోరారు.

ఆ తరువాత 1975 మార్చిలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెలో పాల్గొన్న వారిపై అప్పటి కాంగ్రెసు ప్రభుత్వం ప్రయోగించిన నిర్బంధకాండ అణచివేత కార్యక్రమాలను అన్నిటినీ ఉపసంహరిస్తూ కొత్త ప్రభుత్వం నిర్దేశించింది.

-పీపుల్సు డెమోక్రటిక్, 24-4-77.

* * *

**పశ్చిమ బెంగాల్:**-విశ్వ విద్యాలయ, కళాశాలల అధ్యాపక సంఘ ఆధ్వర్యంలో రాష్ట్రం లోని విశ్వవిద్యాలయ, కళాశాలల అధ్యాపకులు ఏప్రిల్ 11, 12 తేదీలలో 24 గంటల పని నిలుపుదల, ధర్నా కార్యక్రమాల్ని జయప్రదంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వారి సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఏర్పాటు చేయ బడింది.

సమస్యలపరిష్కారానికై చర్చలుజరుగవలసినతరుణంలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించ వలసిందిగా సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ముఖ్యమంత్రి మాత్రం ధర్నా సందర్భంలో గాని, ఆ తరువాత వారం రోజుల వరకుగాని సంఘ ప్రతినిధులను కలుసు కోలేదు. ఈ పరిస్థితి దృష్ట్యా సంఘం దశల వారీ కార్యక్రమాన్ని రూపొందించింది. ఏప్రిల్ 20-27 తేదీల మధ్య పని నిలుపుదల, ధర్నా, సదస్సులు, రాజకీయ నాయకులను, పత్రికా సంపాదకులను కలుసుకొని సమస్యలను వివరించడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించింది. వారంరోజులు జరిగే ఈ కార్యక్రమం 27వ తేదీన కలకత్తాలో సామూహిక శాసనోల్లంఘనంతో ముగుస్తుంది. మే6-8 తేదీలలోజరిగే సంఘ వార్షిక సర్వసభ్య సమావేశం ఈ పరిస్థితిని సమీక్షించి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందిస్తుంది.

పీపుల్స్ డెమోక్రసీ 24-4-77

## చందాదారులకు - కార్యకర్తలకు

1. పత్రిక మీకుచేరిన వెంటనే మీ అడ్రసు ప్రక్కగల చందా నెంబరు డైరీలో నోట్‌చేసుకోండి.
2. అడ్రసు మార్పులుగాని, పత్రిక అందకపోవడం గురించిగాని వ్రాసేటప్పుడు విధిగా చందా నెంబరు తెలుపండి- లేనిచో పరిశీలించబడవు.
3. చందాదారులు అడ్రసు విడి అక్షరాలతో, పిన్ కోడ్‌తో వ్రాయండి.
4. కార్యకర్తలు డూప్లికేటులో అడ్రసుల లిస్టులు పంపిన, నంబర్లుయిచ్చి ఒకటి పంపగలం.
5. పత్రిక సొమ్ము యం. వో. చేయువారు, ఎడిటర్ ఐక్యఉపాధ్యాయ, ఆకులవారివీధి విజయవాడ-2 అడ్రసుకు పంపండి. యం. ఒ. కూపను క్రింద మీ పూర్తి అడ్రసు వ్రాయడం మరచిపోకండి.
6. సంఘంసొమ్ము యం.ఒ. చేయువారు ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆకులవారివీధి విజయవాడ-2 అడ్రసుకు పంపండి.
7. పత్రిక సొమ్ము బ్యాంకు డ్రాఫ్టుద్వారా పంపువారు **"IKYAUPADHYAYA"** పేర ఏ బ్యాంకు నుండి అయినా క్రాసుచేసి పంపవచ్చు.
8. సంఘము సొమ్ము బ్యాంకు డ్రాఫ్టుద్వారా పంపువారు **"A. P. United teacher's federation"** పేరట బ్యాంకునుండి అయినా క్రాసుచేసి పంపండి.
9. ఏ బ్యాంకునుండి డ్రాఫ్టుతీసి పంపినా మన అకౌంటులో జమపడతాయి. అయితే మన అకౌంటు యూనియన్ బ్యాంకులో పత్రిక 686, సంఘము 687 నెంబర్లలో గలవు. మీ ప్రాంతములో యూనియన్ బ్యాంకు వున్నచో మన నెంబరుతెల్పి సొమ్ము కట్టిన కమీషన్ వుండదు.
10. పత్రికకుగాని, సంఘమునకుగాని, సొమ్ము పంపువారు ఎట్టి పరిస్థితులలోను వ్యక్తుల పేరపంపరాదు.
11. జీవిత చందాదారులు తమ ఫోటోలు పంపించినచాలు, నెగెటివ్‌లు అక్కరలేదు.

# కథలు గేయాలు!

## 'పార్టుటైం' పాత్రధారులు

శ్రీ డి. సుబ్బారావు, వలపర్ల.

పంచాయితీ రాజ్యం లో
'పార్టు టైం' పాత్రధారులం!
అప్పర్ ప్రైమరీ స్కూళ్ళల్లో
అభాగ్య హిందీ పండితులం;
పేరుగొప్ప ఊరు దిబ్బలాగా
పేరుకు పండితులమే గాని
పైసాలకు నోచుకోని వాళ్ళం!
ఏబది రూకల జీతంతో
ఎలా సాగించాలి జీవితం?

* * *

దప్పిక గొని నోళ్ళు తెరచి
నింగి చూచి నిరీక్షించు
చాతక పక్షుల్లాగా;
ఎండమావి 'పోస్టు' లకై
ఎన్నాళ్ళని ఎదురు చూస్తాం?

* * *

బ్రతక లేక చావలేక
బ్రతుకు తెరువు కానరాక;
బ్రతక లేని బడిపంతులు
చందమామయె మా బ్రతుకులు!

* * *

కాలం గతించి పోతున్నా
కనరాదు విమోచన మార్గం;
ఎన్నాళ్ళీ 'పార్టుటైం' పాత్ర!
ఎన్నాళ్ళీ అర్థాకలి యాత్ర?

## చేదునిజం!

శ్రీ యం. సుందరయ్య, గుడి మహేశ్వరం

దోపిడీవ్యవస్థ బ్రతుకు పథంలో
బాట పొడువునా బ్రహ్మజెముళ్ళే!
అశాస్త్రీయపు ఆలోచనలే!

* * *

పంతులి కొకనికి
నాల్గు తరగతులా?
ఆకలి పొట్టకు
అందని సిలబస్సా?
స్థాయి తగ్గితే
జీతం కోతా?

* * *

బోర్డు ఉండదు
చాక్‌పీసుండదు
చరిత్ర పాఠాలకు
ఛార్టులే ఉండవు
శాస్త్ర బోధనకు
చూపే దుండదు

* * *

ఎన్యూమరేషన్ ఓ ప్రక్క
ఎలక్షన్ వర్కు మరో ప్రక్క
గురుపూజా టిక్కెట్లు ఇంకో ప్రక్క
బదిలీల ఫుట్‌బాల్ ఆటలో
ఇక తిప్పుకోను కుదరదు గుక్క!

## ఆశారేఖ

(కథానిక)

—శ్రీమతి రేగులగడ్డ విజయ

పట్టణంలో జరిగిన విద్యాసదస్సుకు హాజరై తిరుగు ప్రయాణంలో ఉన్నారు ఉపాధ్యాయ బృందం. అందరూ సీరియస్‌గా సదస్సులోని విషయాల్ని చర్చించు కొంటున్నారు.

'ఎందుకొచ్చిన సదువులు ... మనుసుల్ని కూటికి గుడ్డకి కొరగాకుండా సేత్తన్నయ్' - ఈసడింపుగా, కసిగా అన్న మాటలూ, ముక్కు చీదుతున్న శబ్దమూ వాళ్ళచర్చలకు విఘాతం కల్గించినయ్.

అంతా అటు చూశారు.

ముతకచీర ... అక్కడక్కడా మాసికలు ... కళ్ళకిందనల్లని కప్పు ... జీవితంతో పోరాడలేక బాగా అలసిపోయినట్టున్న దిఆమె.

శారదకు కోపం వచ్చింది. 'నీకేం తెలుసు చదువును గూర్చి ...?'

'ఈణ్ణి సూడండి!' అన్నది ఆమె శారదని ... మాట పూర్తి చేయనీయకుండా.

అంతా అటుచూశారు. ఇరవైయేళ్ళుదాటిన కుర్రవాడు. అతనికి కాళ్ళు రెండూ లేవు. అస్థిపంజరంపైన పాతగుడ్డలు కప్పినట్లున్నాడతను.

అందరిగుండె కలుక్కుమంది అదృశ్యం చూడగానే.

'ఈణ్ణి సదివించి పెద్దోణ్ణి సేద్దామనుకోబట్టే ఇట్టా అయ్యాడు!'

అందరి కళ్ళల్లోనూ కుతూహలం ... ఆవేదన.

ఆమె తనవ్యధాభరితహృదయాన్ని వాళ్ళముందుపెట్టింది.

'అతను ఆమె పెద్ద కొడుకు. అతణ్ణి చదివించి, పెద్దవాణ్ణి చేసి, అతని ద్వారా తమ కుటుంబం పడుతున్న అవస్థల నుంచి విముక్తి పొందాలని కొండంత ఆశపడ్డారు ... ఆమె ... ఆమె భర్తా. ఉన్న కుంటాసెంటున్ని వెచ్చించి అతన్ని యింటర్ దాకా చదివించారు. అతను ఇంటర్ ఫస్ట్ క్లాసులో ప్యాసయ్యాడు. కాని అతని ఫస్ట్‌క్లాసు అతనికి ఏ ఉద్యోగాన్ని ఇప్పించలేక

పోయింది. వాళ్ళ కాళ్ళు వీళ్ళ కాళ్ళూ పట్టుకొన్నా లాభం లేకపోయింది. ఫలితంగా ఆ కుటుంబం బజారు పాలయింది. తక్కిన పిల్లల్ని చదువులు మాన్పించి పాలేళ్ళుగా, గొడ్ల కాపర్లుగా తలా ఓ అయ్యదగ్గర పెట్టాల్సి వచ్చింది. ఆ చదువు కున్నవాడు పాలేరుపని యేం చేస్తాడని పెద్దాణ్ణి ఎవరూ పాలే రుగా కూడా పెట్టుకోలేదు. తన కారణంగా తల్లి, తండ్రీ, తమ్ముళ్ళు పడుతున్న కష్టాన్నిచూసి భరించలేక అతను ఓరోజు ఆత్మహత్య చేసుకుందామని రైలుకింద పడ్డాడు. అతని ప్రాణం సొంతం తీస్తే తక్కిన వాళ్ళు సుఖపడతారనే అసూయతో,అతని కాళ్ళు మాత్రమే తీసుకెళ్ళింది రైలు.'

'సదువుకోపోతే ఈడూ తక్కిన కొడుకుల్లాగా ఏపాలేరు గానో... ఏ అయ్యకాడో బతికే వోడుగా అమ్మా! ఇట్టా అవిటోడై నాగుండెలమీద కుంపటి పెట్టకపోనుగా! అన్న దామె' గద్గర స్వరంలో కన్నీళ్ళు కారుస్తూ.

శారదకి గుండె బరువెక్కింది. కళ్ళు చెమర్చినయ్... ఆ అమాయకురాలి దీనగాథవినేసరికి.

రైల్లో ప్రయాణం చేస్తున్నా ... ఆమెరూపే ... అతని అవిటి ఆకారమే గుండెల్లో సుడులు తిరిగినై.

క్రమంగా ఆమెకు తనచదువూ—తన ఉద్యోగంకోసం తలిదండ్రులు పడిన అవస్థలూ కళ్ళముందు మెదిలినై.

ఆమె బ్రతుకూ ... తమ బ్రతుకూ ఒకే గాటిలోవి.

కాక పోతే కాస్త కుడీ యెడమా!

కల్మషాలూ కుతంత్రాలూ తెలియని చిరుత ప్రాయం లోనే సెకండరీ గ్రేడ్ ట్రయినింగు అయింది తాను. కాని ఏన్నాళ్ళకీ వుద్యోగం దొరక లేదు ... రికమెండేషన్ లేక. ఆరేళ్ళకిగాని— ఎన్నో అవస్థలు పడితే గాని... అడ్డమైనవాళ్ళ కాళ్ళుపట్టుకుంటేగాని వుద్యోగం దొరకలేదు. తమ్ముళ్ళింకా నిరుద్యోగులే. ఒకళ్ళుగాదు—ఇద్దరుగాదు నల్గురు! అందరికీ తన వుద్యోగమే ఆధారం.

—ఆలోచనల్లో మునిగిన శారద 'ఇదిగో వినండి... వినండి!' అన్న సోదర ఉపాధ్యాయిని మాటతో వాస్తవ జగత్తు లోకి వచ్చింది. ఆ ఉపాధ్యాయిని పెద్దగా పేపరులోని విషయం చదువుతున్నది.

'ఈనాటి విద్య ఎందుకూ కొరగానిది.

దీన్ని మార్చందే దేశానికి భవిష్యత్తులేదు.

ప్రజల ఆశల్ని ... అవసరాల్ని తీర్చేవిద్య మనకుగావాలి!

దీనికోసం కేంద్ర విద్యాశాఖ పట్టుదలగా ఉన్నది!'

—చదివి క్షణంఆగి అన్నది ఆమె... 'ఈ ప్రకటన చేసింది వాళ్ళూ వీళ్ళూగాదు. సాక్షాత్తు మనకేంద్ర విద్యా మంత్రిగారు!'

శారద మనస్సులో పెద్ద ప్రశ్నార్థకం ఏర్పడింది.

'స్వాతంత్ర్యంవచ్చి ముప్పైయేళ్ళు కావస్తున్నా అలాంటి విద్యను వీళ్ళెందుకు తేలేదు? ఎవరడ్డుపడ్డారు? అసలు అమార్పు పరిపాలకులకు ఇష్టమేనా ?'

'ఏమో ... ఏమో !' —మనసు మూలిగింది.

వాస్తవానుభవం మాత్రం 'ఇష్టంలేదు... ఇష్టంలేదు... అందుకే ఈ కష్టాలన్నీ !' తేల్చిపారేసి హృదయాన్ని కర్తవ్య పథంలోకి మరల్చింది.

అంతలో రైలు దీపాలు తళుక్కున వెలిగినయ్... ఆమె గుండెలో ఆశలా.

రైల్లో వెలుగు... చుట్టూ చీకటి !

దాన్ని చీల్చుకుంటూ ముందుకు పోతున్నది పొగబండి.

తాను పనిచేస్తున్న ఉద్యమం... అది పొందుతున్న విజ యాలూ ... మననానికివచ్చి ... ఆ రైలుతో పోల్చుకొని... హృదయ భారంనుండి విముక్తి పొందింది చివరికి విజయ.

# గుసగుసల్లో

## కపిలేశ్వరపురం సమితిలో అక్రమ వసూళ్ళ బెడద

ఎంకి పెళ్ళి సుబ్బి చావుకొచ్చిందట!

ఆ సామెత సంగతేమోగాని తూ. గో. జిల్లా కపిలేశ్వర పురం సమితిలో మాత్రం అదియథార్థమై కూర్చుంది.

శుభలేఖల దగ్గరినుండి నజరానాలదాకా అన్నీ కోటా లేనట!

దీనికి అదిరింపులూ, బెదిరింపుల్తో యు.ఓ.(విద్య)వత్తిడట!

అమ్యామ్యాల అక్రమార్జనలో ఆ యు. ఓ. అఖండుడట!

ధరల సంగతి అటుంచి ఆయన రేట్లు మాత్రం ఎప్పుడూ ఆకాశానికి అంటుతూనే వుంటాయట!

విజిట్టుకు ఒకరేటు... ఇన్స్పెక్షన్‌కు ఇంకోరేటు!

కాగితం కదలాలంటే ఒకరేటు... పనిపూరికావాలంటే మరోరేటు! ఎరియర్ల చెల్లింపుకు పెద్దరేటు, మినిమంరేటు ఓ కోడి టుట్టపె!

మధ్యస్థం అర్ధనూట పదార్లట!

ఫుల్‌రేటు నూటపదార్ల దగ్గరినుండి అప్పైరేటు!

అందరూ కలిస్తే తనఆటలు సాగవని... విభజించి అర్జించే కూట నీతినవలంబించి ఈ మధ్య చాణక్య నాటకం ఆడు తున్నాడట!

— ఓ అపర చాణక్యా! నీ ఆటలికసాగవ్!

నీ తెరవెనక బాగోతం పబ్లిక్ సీక్రెట్ అయింది!

తస్మాత్ ...!

---

**పరుచూరు సమితిశాఖ :** ప్రకాశంజిల్లా, పరు చూరు సమితిశాఖ సమావేశం శ్రీ ఎ. కనకలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. జిల్లా సంఘాధ్యక్షుడు శ్రీ టి. బాలకృష్ణ మూర్తి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ కె. ఆశీర్వాదం ఉపా ధ్యక్షులుగా సర్వశ్రీ వై. సుబ్బారెడ్డి, ఎ. అయిజయ్యదాని యల్, బి. జాను ప్రధాన కార్యదర్శిగా శ్రీ యస్. మస్తాన్, కార్యదర్శులుగా సర్వశ్రీ కె. రంగారావు, వి. యస్. భాస్కర రావు, సి. హెచ్. సుబ్బరాజుగార్లు ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా మరి 10మంది ఎన్నుకోబడ్డారు.




## విదేశాలలో విద్యావిధానాలు

# సోషలిస్టు సమాజానికి తగిన విద్యా, సంస్కృతీ లక్ష్యాలు

(వియత్నాం సోషలిస్టు రిపబ్లిక్ జాతీయ శాసన నిర్మాణ ప్రథమ సమావేశంలో, వియత్నాం వర్కర్సు పార్టీ ప్రధాన కార్యదర్శి లేదు అన్ నివేదికలో ప్రతిపాదనలు.)సం॥

సోషలిజం మహోన్నతలక్ష్యం... సమాజం యొక్క భౌతిక అవసరాలనేగాక, సాంస్కృతిక అవసరాలనుకూడా తీర్చవలసివుంది. అందుకనుగుణంగా సమాజంలోని ప్రతిఒక్కరికీ మహోన్నతమైన నైతిక, సాంస్కృతిక జీవితాన్ని అందించే విధంగా సిద్ధాంత, సాంస్కృతిక రంగాలలో కూడా సోషలిస్టు విప్లవం తీసుకురావలసిన ఆవశ్యకత వుంది. సాంస్కృతిక విలువలన్నింటినీ ప్రజల సొత్తుగా రూపొందించాలి. సంస్కృతి విలువలను సృష్టించే పాత్రను ప్రజలు ప్రత్యక్షంగా నిర్వహించేందుకు అవకాశం కల్పించాలి. మహోన్నతమైన సంస్కృతి గలిగిన సమాజస్థాపన మనలక్ష్యం. అలాంటి సమాజపు సంస్కృతి స్వభావంలో జాతీయత, స్వరూపంలో సోషలిజం పుణికిపుచ్చుకున్నదిగా వుండాలి. మార్క్సిజం - లెనినిజం; సమాజంపై ప్రజల సమిష్టి యాజమాన్యం ప్రాతిపదికగా దానిని నిర్మించాలి మానవ నాగరికత; ఆధునిక సంస్కృతి, శాస్త్రీయ విజ్ఞానం సాధించిన విజయాలను విచక్షణా పూర్వకంగా యిముడ్చుకోవాలి.

అదే సమయంలో జాతీయతలో జాతీయ సంస్కృతిలో వుత్తమమైన అంశాలను స్వీకరించి పెంపొందించుకోవాలి. ఆ జాతీయ సంస్కృతికి నాలుగు వేల సంవత్సరాల చరిత్రవుంది. దేశభక్తి, నిర్భీతి, ఓర్మి, సుసంపన్నత వాటిల్లో వున్నాయి. కష్టజీవులందరినీ కలిపి వుంచే పరస్పర ప్రేమ భావం, ఆశాభావం వాటిల్లో వుంది. మన గడ్డపై నివసించే పలు జాతులకు చెందిన వివిధ సంస్కృతుల సమ్మేళనమే మన సంస్కృతి. మన జాతి నందన వనంలో వికసించినకుసుమాలవి. మానవ సంబంధాలలో అత్యున్నత సాంస్కృతిక స్థాయిగల ఈ సమాజంలో 'అందరి కోసం ప్రతి ఒక్కరు, ప్రతి ఒక్కరి కోసం అందరు' అనే భావన ప్రతిరూపంగా వుంటుంది. ఆనందమయమైన కుటుంబాలతో ఈ ఆనందమయ సమాజం రూపొందుతుంది.

ఈ దశలో జాతీయ, సోషలిస్టు స్వభావాలు రెండూ కలిగిన విద్యను పెంపొందించటానికి అత్యధిక కృషి చేయడం అవసరం. త్వరలోనే దేశమంతటా విద్యారంగంలో రానున్న పరిణామాలకు బాటవేయాలి. శాస్త్రీయ విజ్ఞానాన్ని శీఘ్రగతిని పెంపొందించి పటిష్ఠమొనరించాలి. సాంస్కృతిక, కళా కార్యకలాపాలను, మ్యూజియం, గ్రంధాలయాలు, జానపదకళలు, ఫిజికల్ కల్చర్, స్పోర్ట్సును అభివృద్ధి చేయడం అవసరం. ఈ సందర్భంలోవీటినివిస్తరింపచేయుటంతోపాటు, వున్నతప్రమాణాల సాధనకు కృషిచేయాలి. సిబ్బందికి శిక్షణ యివ్వటానికి, భౌతిక పునాదులకు ఏర్పరచటానికి, ఆవశ్యకసాధనాల సరఫరాకు కృషి చేయాలి. మనదేశంలోని అన్నిభాగాలు – పట్టణాలు, పల్లెలు సుదూరానగల పర్వత ప్రాంతకుగ్రామాలు, సంస్కృతి, విద్య. కళలు, స్పోర్ట్సు వలన ప్రయోజనం పొందునట్లు ఏర్పాటు చేయాలి. తద్వారా ప్రజల నైతిక, సాంస్కృతిక అవసరాలను యితోధికంగా తీర్చాలి.

పాతపాలన యొక్క సాంస్కృతిక, సిద్ధాంత అవశేషాలను రూపుమాపేందుకు పోరాటం జరిపే సందర్భంలో నూతన సంస్కృతి నిర్మాణం చేపట్టాలి. ప్రత్యేకించి దక్షిణ వియత్నాం నుండి అమెరికన్, నయావలస సిద్ధాంత, సాంస్కృతిక విషపదార్థాలను రూపుమాపటంలో అది మరీ అవసరం. ఈ నయావలస జానిసత్వ లక్షణాలుగల, చివికిపోతున్న, పచ్చి అభివృద్ధి నిరోధక సంస్కృతి, వెనుకబడిన ఆచరణ, మూఢనమ్మకాలు కలగలసివున్నట్టిది. ప్రత్యేకించి, పట్టణాలకు చెందిన పలువురు ప్రజలను అహంభావ పూరితమైన వేగంతో కూడిన జీవితం, సాగించేట్లు చేసింది. అతిహీనమైన అభిరుచులకు, అతినీచమైన అలవాట్లకు ప్రోత్సాహం, ప్రోద్బలం కల్పించింది. సాంప్రదాయ సిద్ధమైన నైతిక విలువలన్నింటిని ధ్వంసం చేయుటం; యువజనులను చెడగొట్టటం, వారిలోగల, జాతీయతా భావాలను పోదోలటం, తమ ఆత్మ గౌరవాన్ని గూర్చి, దేశంపట్ల తమ కర్తవ్యాన్ని విస్మరించేట్లు చేయుటం అమెరికా సామ్రాజ్యవాదుల దుష్టకాంక్ష. దక్షిణాది ప్రజలు దశాబ్దాల తరబడి ఈ యత్నాలను తీవ్రంగా ప్రతిఘటించారు. నయావలస సంస్కృతికి ఎదిరిస్తూ మన జాతి వుత్తమ సాంప్రదాయాలను నిలబెడుతూ పెంపొందిస్తూ వచ్చారు.

---

**ఉలవపాడు సమితిశాఖ :** ప్రకాశంజిల్లా ఉలవపాడు సమితిశాఖ నూతన కౌన్సిల్ 27-4-77న సింగరాయకొండలో శ్రీ టి. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ టి. బాలకృష్ణమూర్తి శ్రీ డి. రామిరెడ్డి సమావేశానికి హాజరై సందేశాలిచ్చారు. పిదప శ్రీ రామిరెడ్డిగారి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ టి. వెంకటసుబ్బయ్య, పి. యల్. నారాయణయ్య, బి. నరసింహం, ఆర్. కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా శ్రీ మక్కెన కోటయ్య కార్యదర్శులుగా సర్వశ్రీ సి. హెచ్. ఆనందం, వి. వి. కృష్ణారెడ్డి, వై. కొండయ్య, కె. సత్యనారాయణ కార్యవర్గ సభ్యులుగా మరి 13మంది ఎన్నికయ్యారు.

# విద్యావిధానం - తీరుతెన్నులు

శ్రీ వి. శ్రీనివాసరావు, కావలి

## పెట్టుబడిదారీ వ్యవస్థ - విద్య

విద్య, విజ్ఞానం, ఆరోగ్యం, సంస్కృతి-ఏవీ వర్గస్వభావాలకు అతీతంగా వుండవు. మనదేశంలో విద్యారంగంలో ఏర్పడిన సంక్షోభం... పాలకవర్గ విధానాల దుష్పరిణామమే. కోట్లాది సామాన్య ప్రజలు నిరక్షరాస్యులుగా వుండటం, బడియీడుగల పిల్లలందరికీ విద్యావకాశాలుండక పోవటం ఎలాగోలా బడిలో చేరదలచుకొన్నా అభిరుచికి తగిన సీట్లు దొరక్కపోవటం, దొరికినా నిరుద్యోగం ఎదురుకావటం... ఆఖరికి డాక్టర్లు, ఇంజనీర్లు లాంటి నిపుణులుకూడా పొట్టచేత్తోపట్టుకొని విదేశాలకు వలస పోవటం-ఇవన్నీ పాలకవర్గ విధానాల దుష్ఫలితాలే.

నిరుద్యోగం,జీవితంలో నిరాశ నిస్పృహల్ని కలిగిస్తుంది. యువతరం అపమార్గం పట్టటానికి కారణం అవుతుంది. ఆ అసంతృప్తి ఒక్కొక్కసారి మహాసముద్రం వలె పొంగి దారి తెన్ను తెలియక చెడు ఫలితాలనిస్తుంది.పాలక వర్గాలవారు నిరుద్యోగ సమస్యని సక్రమ మార్గంలో పరిష్కరించ కుండా తమ ప్రయోజనాల కోసం దాన్ని వాడుకొంటారు. అందులో భాగమే కుల మత ప్రాంతీయ ద్వేషాలు, సెక్స్, డిటెక్టివ్ సాహిత్యం, చెత్త సినిమాల వ్యాప్తి. వీటిని పాలకవర్గాలుకావాలని యువతరాన్ని అపమార్గ పట్టించ టానికి ఉపయోగించుకొంటాయి.సరిగ్గా అస్థితే భారత విద్యారంగంలో కూడ వేళ్ళూనుకొనిఉంది. దాన్ని ప్రతిఘటించటం పాలకవర్గాల విధానాల మీద పోరాటమే అవుతుంది. అదే విద్యార్థి,ఉపాధ్యాయ ప్రజాతంత్ర ఉద్యమాలనేటి తక్షణ కర్తవ్యం.

## నేటి విద్యార్థి లోకం

ఈనాడు విద్యార్థిలోకం ఎప్పుడేమార్పు వస్తుందో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నది.

ఒకరోజు మోడరేషన్, ఇంకొకరోజు మైనస్ మార్కుల పద్ధతి,ఒకరోజురెండు పరీక్షలు, ఇంకొకరోజు ఒకేపరీక్షా పద్ధతి, ఒకరోజు ఎన్ట్రెన్స్‌పరీక్షల పద్ధతి, ఇంకొకరోజుమెరిట్ పద్ధతి. అసలు ఇన్ని యిబ్బందులు పడినా మళ్ళీ కాలేజీలో సీటు గ్యారంటీయా? అంటే అదీలేదు. తీరా కాలేజీకో స్కూలుకో పోతే ఫీజుల సమస్య. ఇటువంటి అనేకసమస్యలతో విద్యార్థులు తల్లితండ్రులు చదువంటేనే భయపడి అదేదో పెద్ద భూతం లాగా చూస్తున్నారు. పాఠ్య భాగాల్లోకి వెడితే విద్యార్థికి క్లాస్ రూమ్‌లోనుంచి బయటికి పరిగెత్తాలని పిస్తుంటుంది.

తనకు ఇష్టంలేని సబ్జక్టులతోపాటు త్రిభాషాపధకం దారుణంగాఉంది.తనమాతృభాషలోపరిపూర్ణమైనఅక్షరజ్ఞానంలేనివిద్యార్థికి బాల్యంలోనే ఇంగ్లీషు, హిందీ భాషల బరువు మోపబడుతున్నది. కూడు గుడ్డ కరువైన దేశంలో పిల్లలు వడ్డీలు ఎలా లెక్క కట్టాలో దానికి మరల చక్రవడ్డీ ఎలా కట్టాలో? నేర్చుకోవాల్సివస్తున్నది.ఒక ప్రక్క సైన్సును విద్యార్థులకు బోధిస్తూనే మూఢనమ్మకాల గురించిన పాఠాలుంటాయి. ఈనాడు పాలక వర్గాల్లో కొందరు మహానుభావులున్నారు- మన విద్యార్థులలో చిన్నతనమునుండీ భారతీయ సంస్కృతిని గురించి, ప్రాచీన గ్రంథాలనుగురించి హిందూ సాంప్రదాయాలను గురించి, దాశరథీ శతకంలాంటి వాటిని బట్టీయం పెట్టిస్తూ వుంటే కాని తెలుగుజాతి, తెలుగు బాష అభివృద్ధికావు అంటున్నారు. తెలుగుజాతి, భాష అభివృద్ధి అయ్యేందుకు ఇదేనా మార్గం ? ఇప్పటికీ ఉన్న మూఢ విశ్వాసాలతోటి, కర్మ సిద్ధాంతాలతోటి జాతిని చిన్నాభిన్నం చేసే విద్యావిధానం పాలక ఇంతకన్నా దోపిడీ వ్యవస్థకుపయోగించే సనాతనత్వాన్ని ప్రబోధిస్తూ కాల చక్రాన్ని వెనక్కుతిప్పాలని వీరు ప్రయత్నిస్తున్నారు. ఓ ప్రక్క శాస్త్రీయ ఆలోచనలతో ప్రపంచంముందుకు పోతుంటే మరో ప్రక్క పాతగ్రంథాలను, అర్థంకానిభాషను బట్టీపెట్టించే ధోరణి సాగుతున్నది.

ఇంకోప్రక్క బోధించే ఉపాధ్యాయులస్థితి దారుణంగా ఉంది. చాలీచాలని జీతాలతో అశాంతిగా యున్న ఉపాధ్యాయులను ఎన్నో కష్ట నష్టాలకు గురిచేసి విద్యార్థులమధ్య వారిని వదిలితే వారేమి బోధింపగలరు. విద్యావిధానాన్ని కొద్దికొద్ది సంస్కరణలతో ఈనాటికి అట్లేవుంచి రోజుకు 5, 6 గంటలు వారిని బలవంతాన కూర్చోబెట్టి వారి మనస్సులను పాడు చేస్తున్నారు. మారు మూలలో నున్న పాఠశాలలగతి పట్టించుకొనే నాధుడేలేడు. అచ్చట పాఠశాల భవనం ఉండదు. చెట్ల క్రిందనే చదువు. వారానికోసారి వచ్చి హాజరు వేసుకు పోయే ఉపాధ్యాయులు. పరీక్షల తీరును చూస్తే అసలు ఇది చదువేనా అని కూడా అనుమానం రాకతప్పదు. నేడు ఆంధ్ర ప్రదేశ్‌లోని విద్యావంతులసంఖ్య జనాభాలో 24శాతమే అభివృద్ధి పథంలో పయనిస్తున్నామని చెప్పుకొనే మన రాష్ట్ర ప్రభుత్వానికి ఇదిసిగ్గుచేటు. ఇంకొకప్రక్క ప్యాసయి బయటకు వస్తున్నవారిసంఖ్య 19-21 శాతంమధ్య వున్నది. దీనికి కారణం మనవిద్యా విధానలోపమైతే విద్యార్థులు సరిగా చదవటంలేదని టీచర్లుసరిగాచెప్పడంలేదనీ మన మంత్రివర్యులు ప్రక్కకు తప్పుకొంటున్నారు. జ్ఞాపకశక్తినే కాని తెలివితేటలను,జ్ఞానాన్ని పరీక్షించలేకపోతున్నది మన పరీక్షావిధానం.ఒక విద్యార్థితత్వశాస్త్ర క్లాసులో లెక్చెరర్ను గతితార్కిక భౌతిక వాదాన్ని గురించి చెప్పమని అడిగితే "అబ్బాయీ, అదేమంత ముఖ్యంకాదు. 99.9 పాళ్ళు అదిరాదు".అని సమాధానం చెప్పాడు.విద్యార్థులను ప్రక్కదోవలనుపట్టించే నేటి విద్యావిధానంస్థానే నూతన ప్రజాతంత్ర విద్యా విధానం కోసం పోరాడనిదే విద్యార్థిలోకానికి విముక్తిలేదు. దానిని క్లుప్తంగా క్రింద ఇస్తున్నాను.

విద్యపై ప్రజలకు సంపూర్ణ అధికారంవుండాలి. విద్యార్థులలో శాస్త్రపరిశీలనకు తోడ్పడే విద్యకావాలి. ప్రతివారికి ఉద్యోగ అవకాశాలుండాలి. విద్యాలయాల్లో లంచాలు, సిఫార్సులు చెల్లరాదు. నాగరిక పౌరుడుగా జీవించేందుకు విద్య

సహకరించాలి. అందుకుగాను ప్రభుత్వం తక్షణం క్రింది చర్యలను తీసుకోవాలి.

— 5 సం॥ పిల్లలందరికి 10 సం॥ల పాటు నిర్బంధోచిత విద్య.

— అనంతరం చదువలేనివారికి 2, 3 సం॥ ప్రాక్టికల్ కోర్సు.

—అన్ని విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటం.

—ఉపాధ్యాయులకు పెరుగుతున్న ధరల కనుగుణ్యంగా అవసరానికి తగినట్లుగా జీతభత్యాలు నిర్ణయించటం

—చీటికిమాటికి బదిలీలు జరపకుండటం

—ప్రతి గ్రామంలోనూ, యువజన కేంద్రాలు నెలకొల్పి వయోజన విద్యావ్యాప్తి చేయుటం.

—సాంకేతిక, వృత్తి, కర్మాగార, వ్యవసాయాలలో వృత్తి విద్య శిక్షణ నివ్వటం

—అశాస్త్రీయమైన పాఠాలను సిలబస్‌నుండి తొలగించటం

—తక్కువ కాలవువైద్య విధానం ప్రవేశపెట్టుటం.

—జాతీయ పరిధిలో అన్ని రాష్ట్రాలకు ఒకే సిలబస్ ఒకే పరీక్షా విధానం.

—విద్యార్థి స్థాయిని అతని తెలివి తేటలను అంచనా వేయడంద్వారా నిష్పక్ష పాతంగా నిర్ణయించటం.

—నోటి ప్రశ్నలద్వారా ప్రశ్నించే పద్ధతికి ఎక్కువ విలువనివ్వటం.

—నిర్బంధ ప్రత్యేక అధ్యయన తరగతులను ఏర్పరచటం.

—పరిజ్ఞానం వున్న సబ్జక్టులో పై చదువులకు అవకాశం ఇవ్వటం.

— ప్రతి 1000 జనాభాకు ఒకపాఠశాల వుండటం.

పైచర్యలు గైకొనుటద్వారా దేశంలో శాస్త్రీయ విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టవచ్చు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించవచ్చు. విద్యార్థులలో జిజ్ఞాస, శాస్త్రీయ పరిశీలన, అవగాహన కలిగించవచ్చు. ఈ విద్యా విధానం అమలు జరిపిన నాడు ప్రజలు చైతన్య వంతులై తమను గురించి తాము ఆలోచించు కొంటారు. ఈ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతారు.

★


## ఐక్య ఉపాధ్యాయ ప్రకటన రేట్లు

| | |
|---|---|
| కవరు పేజీ | రు. 300-000 |
| 2, 3 కవరు పేజీలు (ఒక్కొక్కటి) | రు. 250-00 |
| లోపలి పూర్తి పేజీ | రు. 200-00 |
| లోపలి (అర) ½ పేజీ | రు. 100-00 |
| లోపలి (పావు) ¼ పేజీ | రు. 50-00 |


## సి.డి. మొత్తం సొమ్ము అంతా వెంటనే చెల్లించాలి

## యు.టి.యఫ్ ద్వితీయ మహాసభలు 77 జూలై 2వ వారం, ఖమ్మంలో

## రాష్ట్ర యు. టి. యఫ్. కార్యవర్గ తీర్మానాలు

రాష్ట్ర యు.టి.యఫ్ కార్యవర్గ సమావేశం, విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో 77 మే 10న శ్రీ కె. నారాయణరావు గారి అధ్యక్షతన జరిగింది. ప్రధానకార్యదర్శి శ్రీ వెంకటస్వామి ఉద్యమ రిపోర్టు, హైదరాబాద్‌లో రాయబారాలు, నిరాహార దీక్షా విజయాలు వివరించారు. పత్రిక ప్రధాన సంపాదకుడు శ్రీ మైనేని వెంకటరత్నం పత్రికా నివేదిక సమర్పించారు.

వివిధ జిల్లా నివేదికలు ప్రవేశపెడుతూ శ్రీయుతులు పి. బి. ముత్తారావు, యస్. ఆర్. పోలిసెట్టి, యం. ఏసురత్నం, యం. రాయన్న, టి. బాలకృష్ణమూర్తి యం. పోతురాజు, సి. మహదేవరెడ్డి, జి. లక్ష్మయ్య, పి.వి. సుబ్బరాజు. డి.రామిరెడ్డి పి. సత్యనారాయణరాజు, యన్. సీతారామాచారి మొదలగు వారు చర్చల్లో పాల్గొన్నారు. అనంతరం నివేదికలు ఆమోదింపబడ్డాయి.

మొదట ఈ మధ్య మరణించిన ప్రముఖులకు సానుభూతి తీర్మానంద్వారా శ్రద్ధాంజలి ఘటింపబడింది. తరువాత మహాసభ నిర్ణయాలు చర్చింపబడ్డాయి.

ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రథమ మహాసభలు 1974 అక్టోబరు 20, 21 తేదీలలో రాజమండ్రిలో జరిగాయి. తరువాత యు. టి. యఫ్. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు వ్యాపించి, అనేక మహోద్యమాలు నిర్వహించి, పీడితోపాధ్యాయుల ఏకైక పోరాట సంస్థగా నిలబడింది. ప్రాంతీయపు అడ్డుగోడల్ని, కేటగిరి మేనేజిమెంట్ భేదాల్ని అధిగమించి తన చారిత్రక కర్తవ్యాన్ని నిర్వహించి పురోగమిస్తున్నది. అట్టిపోరాట సమైక్య సంస్థ కార్యకలాపాల్ని ముందుకు తీసుకుపోయేందుకు యు.టి. యఫ్. ద్వితీయ మహాసభలు జూలై 2వ వారం, ఖమ్మం పట్టణంలో జరపాలని నిర్ణయించటం జరిగింది.

దేశవ్యాప్తంగా విద్యావేత్తలు, వివిధరాష్ట్రాలకుచెందిన సోదరసంఘాల ప్రతినిధులు పెద్దఎత్తున ఈ మహాసభలకు హాజరుకానున్నారు. రాష్ట్రంలోని సోదరోపాధ్యాయులు,విద్యావేత్తలు తగురీతి సహకరించి మహాసభల్ని దిగ్విజయం చేయాలని కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

నిబంధనావళి సవరించుటకు శ్రీడి.రామరెడ్డి కన్వీనర్‌గా శ్రీ యన్. సీతారామాచారి, శ్రీ పి. సత్యనారాయణగార్లతో త్రిసభ్య కమిటీ వేయబడింది. సవరణలు పంపదల్చిన వారు "శ్రీ డి. రామిరెడ్డి, కార్యదర్శి, యు టి. యఫ్., ఈతముక్కల ప్రకాశం జిల్లా, 523 234" చిరునామాకు జూన్ 15లోగా పంపవచ్చు.

తరువాత శ్రీ జి. లక్ష్మయ్యగారు ప్రవేశపెట్టిన యీ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి.

కంపల్సరీ డిపాజిట్ పథకం రద్దుచేసినందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ, నిల్వవున్న సొమ్మునంతటినీ ఒకేసారి చెల్లించాలనీ వివిధ తీర్మానాలు ఆమోదించారు.

# రాజధానిలో రాయబారాలు

రాష్ట్ర యు.టి.యఫ్ తరపున హైదరాబాదులో 77 మే 12, 13 తేదీలలో సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్, ట్రయిబల్ వెల్ఫేర్ డైరెక్టర్, మునిసిపల్ అడ్మినిష్ట్రేషన్ డైరెక్టర్, విద్యాశాఖా డైరెక్టర్ మొదలగువారిని కలిసి ఉపాధ్యాయుల వివిధ సమస్యలపై మెమోరాండాలు ఇచ్చి చర్చించటం జరిగింది.

**సమస్యలు:** (1) సోషల్ వెల్ఫేర్ టీచర్లకు కేర్ కంటింజెన్సీలు చెల్లించాలనీ, వారు ప్రభుత్వ ఉపాధ్యాయులుగాబట్టి వారికి సరెండర్ లీవు సౌకర్యాలున్నా అమలాపురం మొ॥ సమితులలో రికవరీలు జరుపుట నిలుపుదల చేయాలని ట్రయిబల్ వెల్ఫేర్ టీచర్లకుమార్చినుండిజీతాలు లేవనివారికి వెంటనేజీతాలు చెల్లించే ఏర్పాట్లు చేయాలనీ (2) మునిసిపల్ టీచర్లకు ఫేమిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్లపై క్లారిఫికేషన్ ఇవ్వాలని, పండగ అడ్వాన్సు పెంపుదల వర్తింప జేయాలనీ (3) ఎ.డి.ఎ. నిర్ణయించుటలో హెడ్మాష్టర్ల డ్యూటీ అలవెన్సు, లెక్కించుటకు క్లారిఫికేషన్ ఇవ్వాలనీ (4) స్కూలు కంటెక్టన్సల వేతన నిర్ణయాలపై వివరణ యివ్వాలనీ (5) కొత్తగూడెం క్వార్టర్స్ వెంటనే ఉపాధ్యాయులకుఇప్పించాలనీ (6) నల్గొండలో 72-73 బి.యిడి ట్రైనింగు అయిన వారికి వేతనాలు చెల్లించాలనీ (7) వరంగల్లు హిందీ ట్రైనింగుకళాశాల ఉపాధ్యాయుల, విస్సన్నపేట సమితి ఉపాధ్యాయుల, బ్రేక్ పీరియడ్ ఆన్ డ్యూటీగా పరిగణించాలనీ (8) పి.గన్నవరం సమితి టీచర్ శ్రీ పి వి సత్యనారాయణమూర్తి గార్కి వెంటనే పోష్టింగు ఇవ్వాలనీ (9) శ్రీ వి.శ్యామలరావు గారి ప్రమోషన్ విషయం వెంటనే ఉత్తర్వులివ్వాలనీ (10) బనిగండపాడు జూనియర్ కాలేజీ అధ్యాపకుని సస్పెన్షన్పీరియడ్ ఆన్ డ్యూటీగా ఉత్తర్వులివ్వాలనీ (11) ఆన్ ట్రైండ్ పండితుల ఇంక్రిమెంట్లను వెంటనే ఉత్తర్వులివ్వాలని, పండితుల సెలక్షన్ గ్రేడ్ పోస్టులు వెంటనే విడుదల చేయాలనీ (12) హిందీపండితుల కంటిన్యూ ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని ఆ మెమోరాండాలలో కోరటం జరిగింది.

**జవాబులు :** 2 సం॥ల కేర్ కంటింజెన్సీలు వెంటనే విడుదల చేస్తామనీ, సోషల్ వెల్ఫేర్ టీచర్లు ప్రభుత్వ ఉపాధ్యాయులుగాన వారికిగల అన్ని హక్కులు వీరికి ఉన్నాయని, అట్టి ఉత్తర్వులు ఇస్తామని, ట్రైబల్ వెల్ఫేర్ టీచర్ల జీతాల చెల్లింపుకు వెంటనే ఆర్డర్ పంపుతామని, మునిసిపల్ ఉపాధ్యాయులకు కుటుంబనియంత్రణ ఆపరేషన్ల ఇంక్రిమెంట్లు ఇచ్చుటకు క్లారిఫికేషన్ ఇస్తామని, హిందీపండితుల కంటిన్యూ ఉత్తర్వులు నెలాఖరులోగా ఇస్తామని మిగిలిన అన్ని సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు.

పంచాయత్ రాజ్ శాఖామాత్యులు శ్రీ లుకలాపు లక్ష్మణదాసుగారిని కలసి "రాష్ట్రంలో గత సం॥ జరిగిన అక్రమబదిలీలు సరిజేయాలని, వాటిపై వివరణ ఇవ్వాలని కోరగా అక్రమ బదిలీల నన్నింటినీ రద్దుచేస్తామని అన్నారు.

పై రాయబారవర్గంలో సర్వశ్రీ కె. నారాయణరావు, ఎ. వెంకటస్వామి, జి. లక్ష్మయ్య, యం. నరహరి, టి. అంజిరెడ్డి, పి. సత్యనారయణ, యన్. వి. బసవయ్య ప్రభృతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు యీ నెలాఖరులోగా పరిష్కరించకపోతే ప్రత్యక్ష కార్యాచరణ ఫేప్టో హెచ్చరిక

ఫేప్టో కౌన్సిల్ కార్యాచరణ కమిటీసభ్యులకూ, శాసన మండలిఉపాధ్యాయ ప్రతినిధులకూ, ముఖ్యమంత్రికిఏప్రియల్ 7వ తేదీన చర్చలు జరిగినప్పుడు ఉపాధ్యాయుల సమస్యల్ని సత్వరమే పరిష్కరింపగలమని ముఖ్యమంత్రి చెప్పారనీ, కాని సమస్యా పరిష్కారంలో జరుగుతున్న జాప్యం చాలా అసంతృప్తిని కలిగిస్తున్నదనీ, ఈ సమస్యల్ని యీ నెలాఖరులోగా పరిష్కరింపకపోతే ప్రత్యక్ష చర్యలు తీసుకోవటంతప్ప ఉపాధ్యాయులకు గత్యంతరంలేదనీ 77 మే 11న జరిగినఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల ఫెడరల్ కౌన్సిల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

మొదట కన్వీనర్ శ్రీ శ్యామసుందరరావు నివేదిక ప్రవేశపెట్టేరు. చర్చానంతరం నివేదిక, జమాఖర్చులు ఆమోదింపబడ్డాయి. సుదీర్ఘ చర్చల అనంతరం నిబంధనావళి తిరిగి వ్రాయుటకు, ఫేప్టోలో చేరదల్చిన అన్నిసంఘాలను చేర్చుకొనుటకు, నిర్ణయింపబడింది. అలాచేరదల్చిన సంఘాలు జూలై 15లోగా రు. 250 లతో కన్వీనర్కు దరఖాస్తు పంపవచ్చు. దానితోపాటు నిబంధనావళి సవరణలుకూడా పంపదలచినవారు పంపవచ్చు.

**శ్రీ ఎ. శ్యామసుందరరావు, కన్వీనర్, ఫేప్టో**
**3-2-798, కాచిగూడ, హైదరాబాద్, 500027**

నిబంధనావళిగాని, ఇతర వివరాలుగాని కావల్సిన సంఘాలు పైచిరునామా వారితో సంప్రదించండి.

ఫెడరల్ కౌన్సిల్కు యు. టి. ఎఫ్. ప్రతినిధులుగా సర్వశ్రీ కె. నారాయణరావు, ఎ. వెంకటస్వామి, జి. లక్ష్మయ్య యం. నరహరి, పి. సత్యనారాయణగార్లు హాజరయ్యారు.

## జె. సి. టి. ఎ. రద్దు

### అతి స్వల్ప కాలంలో చారిత్రక విజయం సాధించిన ఏకైక సమైక్య సంస్థ

జె. సి. టి. ఎ. చివరి సమావేశం 77 మే 12న హైద్రాబాద్లో జరిగింది. కన్వీనర్ శ్రీ యం. జె. మాణిక్యారావు రిపోర్టు అనంతరం జె. సి. టి. ఎ. కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ సభ్యులందరూ మాట్లాడారు.

జె.సి.టి ఎ. నిర్వహించిన ఐక్యోద్యమానికి సమీక్షించుకొని, దానిని రద్దుచేయుటకూ, దానికి ప్రతిరూపంగా ఫేప్టోను ముందుకు తీసకుపోవటానికి చర్చానంతరం సభ్యులు తీర్మానించారు. ఈ విధంగా జె.సి.టి.ఎ. అత్యల్పకాలంలో తన చారిత్రాత్మక పాత్ర నిర్వహించి ఉపాధ్యాయ ఉద్యమచరిత్రలో గణనీయపాత్ర వహించింది.

గత సంచిక తరువాయి

# ప్రొద్దు పొడిచింది

(సీరియల్ నాటిక)

రచన :

శ్రీ బొల్లిముంత నాగేశ్వరరావు

రంగనాథం. సార్ !

పరం: (రంగనాథం వైపుకుచూసి) ఆఁ... ఏమిటి ?

రంగ: కొత్తపార్టీ! బయటుఉంది... పిలవమంటారా?

పరం: పిలు! నేను లోపలికిపోయి ఇప్పుడే వస్తాను.

(పరంధామయ్యలోనికి పోతాడు. రంగనాథం బయటికి పోతాడు. స్టేజిమీద గడియారంమోత, ఫేన్ తిరుగుతున్న చప్పుడూతప్ప కాస్సేపటివరకూ ఏమీవుండదు. రంగనాథం ఇంతలో భూస్వామి చిదంబరయ్యనూ, అతనివెంట అతని బాడీ గార్డు గురవడినీ, వ్యవసాయకూలీ పోలయ్యనీ వెంటబెట్టుకు వస్తాడు.

చిదంబరయ్య లావుగావుంటాడు ఖద్దరులాల్చీ...పంచె... పైన ఖద్దరుసిల్కు కండువా ! గురవడు గూండా ఫోజులో వుంటాడు. మీసాలు... చారల బనియన్... సత్యసాయిబాబా జుట్టూ... చేతిలోకర్ర ... పంచెబిగించి కడతాడు. పోలయ్య చిరిగిన చొక్కా ... చాలీచాలని మురికిపంచె ... పై తుండూ పెరిగిన గడ్డం దీనంగా వుంటాడు.

చిదంబరయ్య వచ్చీరాగానే కుర్చీలాక్కొని కూర్చుంటాడు. గురవడు కర్రతో ప్రక్కన నిలబడి వుంటాడు. పోలయ్య ఉస్సురంటూ బెంచీ ప్రక్క క్రింద కూర్చుంటాడు.)

చిదంబరయ్య : (గుమాస్తా రంగనాథంవంక చూస్తూ) ఇదిగో గుమాస్తాగారో! ఈయనకి మాలావు పెద్ద పేరుందంటగా! హాలంతా అదిరిపోయేట్టు దంచేత్తాడంట నిజమేనా ?

రంగనాథం : మరేంటనుకున్నారు! ఈయన కేసుపట్టేడంటే ఎదుటి ప్లీడరు బ్యార్‌మంటూ కళ్లు తేలవెయ్యాల్సిందే!

చిదం : అద్దదీదెబ్బ! అట్టుండాలయ్యా! హెయ్‌రా గురవా! మంచి సోటుకే చేరినాంగదరా!

గుర : తమరి బుర్రంటే మాటలండీ మరీ!

చిదం : ఏరా పోలిగా! అంతా వాలుగానేవుంది. నువ్వే మమ్ముల్ని గట్టునేయాలి!

పోలయ్య: ఇసయం సెప్పండి బాబూ! సెప్పకుండా ఈడదాకా తీసుకొత్తిరి! ఇప్పుడన్నా సెప్పి తగలెయ్యండి!

చిదం: ఆగరా ఆగు! తినబోతూ రుసులడుగుతావేందిరా ఈడు! ఇదిగో గుమాస్తాగారో! ఇసయం నీక్కూడా సెప్పేపని లేదు. ఇది పెద్ద రాస్యం! ప్లీడరుగోరు రావాల్సిందే !.

రంగ: (ఆ మాటతరహా చూసి లోలోపల నవ్వుకొంటూ) తమరేం చదువుకోలేదా?

చిదం: (నవ్వి) సదువా! అదెందుకయ్యా! సదువుకుంటే నీలా గుమాస్తాగా ఏడవాల్సిందేగా! సదువుకొన్నాడెవడూ నాలాగా సంపాదించలేడయ్యా! గుమాస్తా గిరేడుస్తూ పైసలడుక్కోవటం తప్ప!

రంగ: పైసలడుక్కోవటం ఏమిటి?

చిదం: హెయ్ రాగురవా! ఏంటిలా అంటాడు,

గుర: ఏంటండి బాబూ!

చిదం: (గుమస్తావైపుకు తిరిగి) అది కాదయ్యా! పైసలు కాకుంటే రూపాయలడుక్కొంటారనుకో! ఆఫీసుల్లో అంతా అడుక్కునే వాళ్ళే గదయ్యా! ఇదిగో గుమస్తా - నేనుపెద్ద కంట్రాక్టరినయ్యోయ్! నేను గనుక ఆఫీసుకెళ్తినా ... ఏం జరుగుద్దో తెలుసా? ఆకలి నోళ్లు తెరుచుకొని ఆశగా సూత్తారు. బెల్లంచేతిలో వుంటే కుక్కలు సూసినట్టుసూత్తారు. అప్పుడను కొంటాన్నేను... నాబిడ్డలకి తోకలుంటే అచ్చం... (గురవడు పెద్దగా నవ్వుతాడు) ఏటిరోయ్ నవ్వొచ్చింది. ముయ్‌నోరు! (గురువడు నోరు మూస్తాడు) అది సరే... ఈయనకి ఈమద్దెనే పెద్ద పేరొచ్చినాదిగదటయ్యా!

రంగ: ఔను వచ్చింది.

చిదం: అద్దదీదెబ్బ! అలాగుండాలయ్యా! పెరిగితే అట్టా సోడాలా బుసబుస పొంగాలయ్యా! మాకు ఉండాదయ్యా ఓ ప్లీడరూ! గుంటనక్క వళ్ళూ... దేబిముఖమూ... అడికి మూడు కేసులిచ్చి సెడిపోయినాంగదయ్యా!

రంగ: ఎవరండీ ఆయన! పేరేమిటి?

చిదం: అడిపేరీగడిలో ఎందుకు లేవయ్యా ! ఇదేదో పేరుండ ప్లీడరు గదంటిరి! ఇంతకీ ప్లీడరు గారేరయ్యా!

రంగ : లోనికెళ్ళేరు... వస్తారు.

చిదం : ఈయన కేసేదీ ఎనక్కి తిరగదంటగదయ్యా!

రంగ : చూస్తారుగామీరే! తినబోతూ రుచులడుగుతారెందుకు?

చిదం : అద్దదీ నీయబ్బ! కొట్టినావుగదయ్యదెబ్బ! ఏరా పోలాయ్,... గురితెలిసినోడే గుమాస్తాగారు... నువ్వే నన్ను గట్టునెయ్యాల!

పోలయ్య : ఏటండిబాబు! ఇసయం సెప్పకుండా గట్టూ గట్టూ అంటున్నారు... నాకేం అరదమైసావందే!

చిదం : ఆగరా! ముందుగా గుమాస్తాముందు సెప్పమంటావేటిరా!

(ఈ మాటతో చిదంబరయ్యవంక గుమాస్తా కొరకొరా చూస్తాడు. అంతలో పరంధామయ్య వస్తాడు. ఆయన రాగానే చిదంబరయ్యలేచి)

చిదం : నమస్కారాలండీ ప్లీడరుగోరూ !

పరం : నమస్కారం... కూర్చోండి ... ఏవూరు ?

చిదం : ఇక్కడేనండి ! 'పెద్దోడిపాలెం' ! ఊరంత సిన్నదీకాదు ... పెద్దదీ కాదు. తూర్పుగా సెరువు గట్టున మర్రిసెట్లుంటాయి. ఆ మర్రి సెట్లయినా రెండే రెండు వుంటాయండి. అంటే అయ్యి సెరువుగట్టుమీదే వుంటాయి. ఏరా పోలాయ్ ... అంతేగదరా !

పోలయ్య : అయ్యేందుకండి ... ఇప్పుడూ !

గురవడు: ఎందుకేంటి అయ్యగోరు సెప్పమంటుంటే. .

చిదం: హెయ్‌రా గురవా! అట్టా బుద్ధిసెప్పు... (ప్లీడరు వంక తిరిగి) అయ్యగారో! తవరికి పెద్ద పేరుండాదని వచ్చినా! పీకుల ఇసయం అంటారా... పెద్ద పేరుండాయనికి పెద్దగావే

ఇచ్చుకొంటా! ఆ సక్కి పళ్ళోడికే ఇస్తినిగదంటయ్యా బోలె
డంత డబ్బు! అన్నాయంగా మూడు సెడనొక్కినాడు.

పరం: ఎవరయ్యా!

చిదం: ఉన్నాడులే... ఓ పనికిమాలిన ప్లీడరు... సల్ల తేల అడి పేరెందుకు?

పరం: సరే... విషయం చెప్పు!

చిదం: ఇసయం చెప్పుతుంటేనేగదా బండి వెనక్కి లాగింది!

రంగ: సరే... కానీవయా తొందరగా!

చిదం: ఏమిటయ్యా నీ ఇసుగు! గుళ్ళో పూజారి పనేంటో తెలుసా... టెంకాయ కొట్టటం... శఠగోపం పెట్టటం ...అంతే దేవుడికి సెప్పేదేంటో మేంసెప్పుకొంటాం... మద్దెన మీరెవరు? తొందరగా కానియ్యాలంట... కానియ్యాలి!

పరం: పోనీయండి... ఎందుకాగొడవ... ఇంతకీ అసలు విషయం ఏమిటి?

చిదం: అడిగారా! అదేగా నేను సెప్పొచ్చేది... ఈ గుమాస్తా ఒకడు పానకంలో పుడకలాగా! తమరు దేవుడిలాంటోరు... ఇసయం తమకు సెప్పుకొంటాంగందా... మద్దెన ఈయనకెందుకూ... నాయవ్వారమంతా డైరెట్టు!

పరం: ఊ... కానీయండి ఏమిటి విషయం?

చిదం : అసలేంటంటే... మర్రిసెట్లుంటాయని సెప్పేనా? అయి ఊరికి తూరువుగా సెరువొడ్డున వుంటాయని సెప్పేనా ? ఆ సెట్లు చెరువుగట్టుమీదే వుంటాయని సెప్పేనా ? ఇకినుకోండి... హెయ్‌రా గురవా ! అదే ఏళరా !

గురవడు : తెల్లారతా... పొద్దుగూకుతా... వుండాదండి!

(గుమాస్తా విసిగిపోయి ముసి ముసి నవ్వులు నవ్వుతాడు. అతన్ని చూసీ చూడనట్టునటించి)

చిదం : ఏంటీ ! నిజమేరో... తెలువు అరతా... పొద్దు గూకుతా వుండాది... ఇంకా సేపుంటే రేత్రిపడతాది !

గురవడు : రేత్రి పడిందండీ !

చిదం : ఒరేయ్ నువ్వాగు... రేత్రిపడిందీ లేందీ నేనూ చెప్పేది !

గురవడు : ఆఁ... తవరే సెప్పండి !

పరం: ఇంతకూ ఏం జరిగింది?

చిదం: (జేబులో నుంచి డబ్బుకట్టతీసి టేబుల్ మీద పెడుతూ) ముందు దీన్ని జేబులో పెట్టండి.

పరం: ముందు డబ్బెందుకు?

చిదం: కాదు కాదండీ బాబు! మొగుడూ పెళ్ళాన్ని మూడుముళ్ళూ కలుపుతాయి. మిమ్మల్నీ మమ్మల్నీ ఈ డబ్బు కలిపితే... ఇక మీరే మేము... మేమే మీరు!

పరం: (నవ్వి) సరే కానియ్ (డబ్బు తీసుకొని కోటు జేబులో పెట్టుకుంటాడు)

చిదం: ఆ మర్రిసెట్లకవతాల పోరంబోకుపొలముండాది. ఉండాదా?

పరం: ఆఁ... ఉంటే?

చిదం: సెప్పరా గురవా ... సెప్పు!

గురవడు: నాను సెప్పమంటారా? కాదు లేండి! తవరే సెప్పండి!

చిదం: సరే ఇనుకోండి ... ఆ పోరంబోకు నాది !

పరం: మీదా ? అయితే !

చిదం: ఆ వూరి పోరంబోకునాయాళ్ళు కొందరు అది మాదే నంటూ వచ్చారు.

పరం: పోరంబోకేమిటి? మాదే అనడ మేమిటి?

చిదం: ( పోలయ్య వైపుకి తిరిగి ) ఏరా... పోలిగా ! నాకెంత పొలముండాది.

పోలయ్య: ఏటండిబాబు ఈగోల? తవరికెంత లేకే!అళ్ళ పేరుతో ఈళ్ళ పేరుతో రాసింది వంద దాక ఉండాలిగా! అదీ గాక పెద్ద పెద్ద కంటురాటులన్నీ తమరి వేనయ్యే! చేతి సిండా డబ్బె గదండీ!

చిదం: విన్నారుగా!

పరం: సరే ... తర్వాత విషయమేమిటో చెప్పండి.

చిదం : సెవుతూనే ఉన్నాగదా! ఆ... పొద్దుసెరువుకివతాల కూకుతూ ఉండాదా! సెరువుకవతల మాగురవడు... మర్రిసెట్ల సందున...

పోలయ్య : ఏంచేశాడు?

చిదం : ఆగరానువ్వు. అయ్యగారితోనేసెపుతుంటినిగదా!

పరం : ఊ... కానియ్యండి!

చిదం : మొదలెట్టినోణ్ణి సెప్పకూరుకొంటానా? ఒరే పోలిగా... నువ్వాఇను జాగరతగా! నేను సెప్పిందానిమీద నువ్వా సాచ్చెంసెప్పాల! నీ సాచ్చెంవిని అయ్యగారు కోరుటులో సెప్పాల! అయ్యగారు కోరుటులో సెప్పిన దానిమీద జడిజీగారు తీరుపుసెప్పాల... అప్పుడు మనం గెలిస్తే యీరికి మరికాస్త ముట్టసెప్పాల... ఇంత యవ్వారముంటే తొందరిస్తే ఎలాగండీ ప్లీడరుగారూ!

పరం: సరేనండి... చెప్పండి!

చిదం: ఏవన్నాను... చెరువు కివతాల పొద్దుగూకుతుండాది... చెరువు కవతల మరిసెట్టుకింద మా గురవడు సత్తెంగోడిని...

పరం: ఆయనెవరు ?

చిదం: ఉండాడులే... ఓపోరంబోకోడు! అలగా జనాన్ని రెచ్చగొట్టి పొట్టపోసుకొనేవోడు! ఆ పొలంనాదిగాదట! పేదోళ్ళదట! ఎదవ... నాకే ఎదురు వస్తాడూ... ఒంటరిగా దొరికిపోయేడు... మాటా మాటా పెరిగింది.

గురవడు: మాటలాగీటలా... మాటుగాసి ఏసేసినాం!

చిదం : ఆగరా గురవా ! నేసెప్పుతున్నాగా !

గుర : సెప్పండి... సెప్పండి !

చిదం : ఆ మయిన ఆడే మీదబడి కొట్టేటున్నాడని ఈడు కొట్టేసినాడండి... ఆడుకింద బడ్డాడు.

పోలయ్య : (ఒక్కసారిలేచి) ఎవరు ... ఆ పంతులు బాబుగోరి కొడుకు... సత్తెం గోరేనా ?

చిదం : ఏటిరా... ఈడిని కొట్టినట్టు గబిక్కిన లేసేడు ?

పోలయ్య : అయనగారికి పెమాదమయినాదా ?

చిదం : పెమాదంగుండాదనే గదరా నిన్ను తీసుకొచ్చింది.

పోలయ్య : నా కెందుకు ?

చిందం: ఎందుకా... సాచ్చీకం చెప్పేందుకు... ఆ సత్తి

గోడు మన గురవణ్ని కొట్టినట్టు ... పేణానికి మోసమొచ్చి రచ్చనకు ఎదురుతిరిగితే పెమాదం జరిగినట్టు...మన మేఎదురు కేసెట్టాల! (పరంధామయ్యవైపుకి తిరిగి) ఇన్నారుగా... తమ తెలివితేటలంతా ఉపయోగించి తప్పంతా సత్తిగోడి మీదకు నెట్టాల!

పరం: దానిదేముందిలే ... గురవడికి దెబ్బలు తగిలినా యని డాక్టర్ సర్టిఫికేట్ తెస్తే ఎదురు కేసుపెట్టటం తేలిక.

గుర: డాకటేరుగారింటినుండే వచ్చాంబాబూ! ఆయన గోరు మా అయ్యగారి జేబులో మడిసి.

చిదం: జేబులో మడిసి గాదురా ఎదవా! ఆడు జేబులో దానిమడిసండీ! ఇచ్చినదంతా పుచ్చుకొని అడిగిందానికిఒప్పేసుకున్నాడు. ఈడినీరోజే అనుపత్రిలో సేర్చుకొని కాయితం ఇచ్చేత్తానన్నాడు. ఎట్టాబోయి ఎట్టావతుందోనని సాచ్చికానికి యీ పోలిగాణ్ణి కొట్టుకొచ్చా - ఏరా! పోలిగా నువ్వే ఒడ్డు నేయాల!

పరం: ఆ విషయం అలావుంచి ముందీసంగతి చెప్పండి. మీ గురవడు సత్యంను కొట్టేప్పుడు ఎవరైనా చూశారా?

చిదం: ఏం రా... గురవా?

గుర: పిట్టలేదు దొరా! ఆడే వంటిరిగా వచ్చేత్తున్నాడు.

పరం: మంచిదే! సత్యానికి ప్రమాదంగా ఉందా?

చిదం: పెమాదమేనండి! తలమీద బలంగా తగిలింది. పేణం పోయేట్టుంది.

పోలయ్య : పేణం పోయేట్టుందా ?

చిదం : ముందు నీ పేణం పోయేట్టుందేరా! ఒల్లు జాగర రోయ్! ఏటనుకొన్నావు...పులితో సెలగాటం...నాసంగతి తెలుసుగా...ప్లీడరుగోరు సెప్పినట్టు సాచ్చికంచెప్పు బావికాడ ఎకరం రాసిత్తాను.

పరం : ధైర్యంగా సాక్ష్యంచెపితే కేసుదేముంది? మరితని వాలకం అలా కనిపించటంలేదే?

పోలయ్య : అబద్ద సాచ్చికం నేనెక్కడ సెప్పేదండీ! అంతలావు అబద్దం యీ నోటితో ఆడలేనుండీ!

చిదం : ఏంటీ... అబద్దం నోటితో ఆడక సంకతో ఆడతావేంటిరా ? ఒరేయ్ ... సత్తెఅరిచ్చంద్రయ్య నాటకం సూసినావ్ ? సూసేదేంటి ... నాటకం సూత్తా ఏడిసేవుంటావ్ మరక్కడేంటి జరిగిందీ? అబద్దంఆడనన్నాడా? అందుకని రాజ్జం పోనాది... పెళ్ళాం పోనాది ... పిల్లగాడు పోనాడు. చివరికి నోటికాడకూడుకూడా అందక కాటికాపరయ్యాడు. అందుకని రెండబద్దాలు నేర్చుకోరా...కూడింత దొరుకుతాది.

పోలయ్య : (తలవంచుకొని మాట్లాడడు)

చిదం : హెయ్‌రా గురవా ? ఏంటీ డీలామారేడు.

గుర: వల్లు కొవ్వెక్కిందేరా...మాట్టాడవ్!

పరం: బెదర గొట్టకండి! ఇదిగో పోలాయ్! మరేం భయంలేదు...ఈ రోజు నే చెప్పినట్టు సాక్ష్యం చెప్పు.

పోలయ్య: బాబూ నా వల్లకాదు...

చిదం: వల్లకాదా...ఏంటిరా నీ యవ్వారం ?

పోలయ్య: నాకు యవ్వారమేముంటాది బాబూ! ఉండేదంతా తమరి యవ్వారమే. ఆ గురవడి సేతిలో కర్రుంటాది... అది తమరు కొట్టమన్నారినల్లా కొట్టి వత్తాది. ఈ ప్లీడరు బాబుకి బుర్రుండాది... అది మీరు సెప్పినట్టల్లా వాదిత్తాది...మాకూ యవ్వారాలుంటే తమ యవ్వారాలెక్కడి దాకా వత్తయ్యా బాబూ! అసత్తింబాబుగోరిని సాటుగాకొట్టి ఆయనే గురవణ్ని కొట్టినట్టు యవ్వారం నడపబోతుండారే. నాకు కడుపు తరుక్కు పోతూండాది. నేను కూలిసేసుకొనే వాడినేగాని అన్నాయం సేసేవోడిని కాదుబాబూ! ఈ గోరకలి నే సేయలేను బాబూ... సేయలేను ఈ అన్నాయపుకూడు తినలేను.

చిదం: మేమేసంటరా అన్నాయం కూడు తినేవాళ్ళం! హెయ్‌రాగురవా...ఏంటిరాయింకా సూత్తావ్! ఊ (అనగానే గురవడు కర్ర తీసుకొని బలంగా పోలయ్య నెత్తిమీద కొడతాడు. అతను పెద్దగా కేకపెట్టి క్రిందపడతాడు. అగండంటూ పరంధామయ్య రంగనాథం ఈ అనుకోని సంఘటనకడ్డంవస్తారు. మళ్ళీ ఎత్తినకర్ర గురవడు దించేస్తాడు. చిదంబరయ్య ముందుకు వచ్చి)

చిదం : బాబుగారు! ఈ ఎదవనాయాలు ఏకేటో వాగాడు. అసలు ఇసయానికొత్తే పేదోడికెదురుగా పేదోడినే సాచ్చికం పెట్టాల. అందుకని ఈణ్ణి పట్టుకొచ్చినా. ఈనా బిడ్డడు ఎదురు తిరిగేడు. ఈ అలగావాళ్ళని వందమందిని సాచ్చీకం తీసుకొత్తాను. మీరేం గాబరాపడకండి. పదరాగురవా పద! (చిదంబరయ్య, గురవడు విసురుగా బయటికి వెళ్తారు. పరంధామయ్య, రంగనాథం క్రిందబడ్డ పోలయ్య చెవులు మూస్తారు.)

పరం : (గాభరాగా) హాస్పిటల్‌కి ఫోన్‌చెయ్యి ... ముందా పాతగుడ్డఇవ్వు దెబ్బబాగా తగిలింది ... ఇంత అఘాయిత్యమా...నా కళ్ళముందే ఇంత అఘాయిత్యమా ? (రంగనాథం పాతగుడ్డ తెస్తాడు. రంగనాథం దాన్ని పోలయ్య తలకు చుట్టి ఫోన్‌చేస్తాడు)

రంగ : (రింగుచేసి) హలో...

రంగ : హాస్పిటలేనా ? నమస్కారంసార్ ! ఇదిప్లీడరు పరంధామయ్యగారి ఇల్లు...ఓ మనిషికి ప్రమాదంగావుంది... వెంటనే అంబులెన్స్ పంపండి !

రంగ : ఇప్పుడే పంపుతున్నారా ? సరే ... త్వరగా పంపండి !

(సశేషం)

---

# అభినందన

వరంగల్ ట్రైనింగు కళాశాలలో శిక్షణ పొందుచున్న ఉపాధ్యాయులు జూన్ 20 వరకు కళాశాలలో శిక్షణకై వుండవలసి వున్నది. జీతాలు లేక నానా ఇబ్బందులు పడుచున్న ఉపాధ్యాయులంతా కనీసం వేసవిలోనైనా తాము ఇంటివద్ద వుండి (డ్యూటీలోచేరి) జూన్‌లో పరీక్షలకు హాజరగుటకు అనుమతించునట్లు చేయుటకై శ్రీయుతులు యం జె మాణిక్యారావు, యం మాధవరావు, ఎం ఎల్ సి గారల ద్వారా డి యస్ యి గారికి రిప్రజెంటు చేయించారు. డి పి ఐ అనుమతించి కళాశాల ప్రిన్సిపాల్‌కు ది 23-4-77 న టెలిగ్రాం ద్వారా 75% హాజరు చూసి డ్యూటీలో చేరునట్లు ఉత్తర్వుల నీయవలసిందిగా కోరారు. ఇలా అనుమతించడం అసాధారణమైన విషయంగా ఉపాధ్యాయులు భావించి ఎం.ఎల్.సిలకృషిని అభినందిస్తున్నారు.

# ప్రశ్నోత్తరాలు

**శ్రీమతి పి. సుగుణ. పాల్వంచ, ఖమ్మం జిల్లా.**

ప్రశ్న:- నేను గ్రేడుII అన్‌ట్రయిండు తెలుగుపండిట్‌గా ఖమ్మం జిల్లా పరిషత్ సర్వీసులో 15-9-66న చేరాను. హిందీలో ఉన్నతార్హతలు ఉండుట చేత 19-1-76 నుండి 15-9-76 వరకు వరంగల్ ప్రభుత్వ శిక్షణ కళాశాలలో ట్రయినింగు పొందితిని. ఈ ట్రయినింగు పీరియడునకు జీతనష్టం శలవు పెట్టితిని. తే 16-9-76న ట్రయినింగు అనంతరము యధాతధంగా నా పోష్టులో చేరాను. నాకు సి.యల్. మంజూరు చేయుటకు మా పాఠశాల హెడ్మాష్టరు గారు సి. యల్. ఎకౌంటు కావాలంటున్నారు. జీతనష్టం శలపుమీద యుండి శిక్షణ పొందుట వలన సి.యల్. ఎకౌంటు నిర్వహించ లేదని ట్రయినింగు కాలేజి వారన్నారు. సి.యల్. ఎకౌంటు లేనిదే సి.యల్.మంజూరు చేయకూడదా? నేను 1976 సం॥ లో ఎన్ని సి.యల్స్. వాడుకొన వచ్చును? వివరించండి.

జవాబు : మీరుజీతనష్టం శలవుపైయుండి ట్రయినింగు పొందియున్నప్పటికిని, ట్రయినింగు పొందిన అందరు విద్యార్థులకు మంజూరు చేసిన విధముగానే మీకుగూడా రూల్సు మేరకు సి. యల్. మంజూరుచేసి ఎక్కౌంటు నిర్వహించవలసి యుంది. అంతేగాక, ఇన్‌సర్వీసు టీచరుగా ట్రయినింగు పొందిన మీకు రిలీలింగు సర్టిఫికేటులో ఎక్కౌంటు మేరకు మీరు వాడుకొన్న క్యాజుయల్ లీవును నమోదుచేసియున్న యెడల మీకునిలువలోనున్న క్యాజుయల్ లీవునుతేల్చి మీ పాఠశాల హెడ్మాష్టరుగారు మంజూరు చేయుటకు అవకాశముండెడిది. ప్రొసీజరు మేరకు క్యాజుయల్‌లీవు మంజూరు చేయుటకు క్యాజుయల్ లీవు ఎక్కౌంటు అవుసరమని అభిప్రాయపడుచున్నాం. 1976 సం॥లో 12 క్యాజుయల్ లీవులు మీరు వాడుకొనవచ్చును.

**శ్రీ యమ్. గంగారామ్, యల్లారెడ్డి, నిజామబాద్ జిల్లా.**

ప్రశ్న:- నేను సి. సి. ఎ రూల్సుక్రింద సర్వీసు నుండి సస్పెండు చేయబడితిని. సస్పెన్షన్ పీరియడులో 'సబ్‌సిస్టెన్సు అలవెన్సు' పొంది సుమారు 4½ మాసాల పిమ్మట, రీ-యిన్-స్టేటు చేయబడితిని. నాకు ఒక సాంవత్సరిక యింక్రిమెంటు క్యుమిలేటివ్ ఎఫెక్టుమీద గాకుండా నిలుపుదలజేస్తూ పనిష్మెంటు యిచ్చారు. అంతేగాక సస్పెన్షను పీరియడును 'As on no duty' పరిగణించి ఎక్స్ట్రార్డినరీ లీవుగా మంజూరు చేయమన్నారు. ఈ స్థితిలో నేను పుచ్చుకున్న 'సబ్ సిస్టెన్సు అలవెన్సును' నా నుండి రికవరీ చేయుటకు అవకాశమున్నదా? వివరించండి.

జవాబు:- రూల్సు మేరకు అట్టి అవకాశముంది. యఫ్. ఆర్ క్రింద నున్న 2వ ఇన్‌స్ట్రక్షనులో **"Tne amount of subsistance grant allready drawn should be adjusted against the pay and allowonces or proportion of them or leave salary which may be granted under Rule 54 and be advances if any recovered"** అనియున్న ఆదేశమును పరిశీలించండి.

ప్రశ్న:- సాంవత్సరికయింక్రిమెంటు నిలుపుదలచేయడం, సస్పెన్షను పీరియడును **As on no duty** పరిగణించడం, డబుల్ పనిష్మెంటుగా అభిప్రాయ పడుచున్నాను. ఇది యెంతవరకు న్యాయం? న్యాయం పొందుటకు మార్గం చెప్పండి.

జవాబు:- న్యాయమని చెప్పలేము. మార్గం చెప్పుటకు ఫైనల్ ఉత్తరువులతోసహా మొత్తం యీ కేసునకు సంబంధించిన రికార్డునంతటిని పరిశీలించవలసి యున్నది.

**శ్రీ పి.యల్. మోహన్, నిజామాబాద్.**

ప్రశ్న:- నేను 28-7-1955న సెకండరీ గ్రేడు టీచరుగా నియమించ బడితిని. 2౮-1-1956న డి.ఇ.ఓ. నన్ను డ్రాయింగు టీచరు పోస్టుకు బదిలీ చేశారు. ఆ పిదప విద్యా యోగ్యతలను పెంచుకున్నాను. ఒక సంవత్సరం పాటు డ్రాయింగు మరియు మాన్యూల్ టీచర్సు ట్రయినింగు గూడ పొందితిని. నేను మళ్ళీ సెకండరీ గ్రేడ్ టీచరుగా మారుటకు అవకాశమున్నదా? నేను పొందిన ట్రయినింగు యస్.జి.బి.టి.తో సమానమని మనప్రదేశ్ టెక్నికల్ డైరెక్టర్ విశద పరచినారు. రానిదాని ఆధారమైన జి.ఓ.నావద్ద లేదు. ఈ విషయములో మీసలహా మరియు తగిన ఆధారం గలదని సూచించగలరు.

జవాబు:- సెకండరీ గ్రేడు ట్రయినింగు టీచర్లకు డ్రాయింగు టీచర్లకు, ఒకే పేస్కేలు అమలు జరుగు తుండగా, డ్రాయింగు టీచరుగా 21 సంవత్సరములకు పైగా సర్వీసు,అనుభవమున్న మీరు, తిరిగి సెకండరీగ్రేడు టీచరు రావాలని యెందుకు కోరు కుంటున్నారో మీప్రశ్నలో వ్యక్తము చేయలేదు. ఆధారము కొరకు మీరడిగిన వివరణఉత్తరువు ఏదియును మా వద్దలభ్యముగాలేదు. స్కూలుఎడ్యుకేషన్ డైరెక్టరుగారికివివరణ కొరకువ్రాసి, వారినుండి అధికారిక మైన వివరణసంపాదించండి.

ప్రశ్న : నేను డ్రాయింగు మాష్టరు కేడరులో 1956 సం॥నుండి పనిచేస్తున్నాను. 1964-1970 పర్యంతరం ఫారెన్ సర్వీసుపై కేంద్రీయ విద్యాలయ ఆర్గనైజేషన్ (ఢిల్లీ) అధీనంలో పనిజేశాను. ఆ కాలంలో పేరెంటు డిపార్టుమెంటులోని జూనియర్ టీచర్లకు ప్రమోషన్ యొసగబడినది. నేను 1970సం॥లో పేరెంటు డిపార్టుమెంటుకు తిరిగి వచ్చిన పిదప, నా జూనియర్లు నాకంటె సీనియరైనారు. నేనుఫారెన్ సర్వీసులోయున్నప్పుడు నా సీనియారిటీని విస్మరించడం న్యాయ సమ్మతమేనా ? నా సీనియారిటీని నేను గోల్పోయినట్లేనా ?

జవాబు :- తాత్కాలిక ప్రాతిపదిక మీద మీ సర్వీసును పరాయి సంస్థకు ఎరువిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మీ సీనియారిటీని విస్మరించడం న్యాయముగాలేదు. స్కూలు ఎడ్యుకేషన్ డైరక్టరుగారికి రిప్రజెంటేషను పంపి న్యాయసాధనకు కృషి చేయండి.

ప్రశ్న :- పైన పేర్కొనబడిన ఫారెన్ సర్వీసు 30-4-1970తో అంతమైనది. నేను డి. పి. ఐ. ఆఫీసులో 1-5-70న రిపోర్టు చేశాను డి. పి. ఐ. నుండి 12-5-70 తేదీన జారీచేసిన ఆర్డరు 14-5-70న డి. ఇ. ఓ గారికి ముట్టినది-నేను 15-5-70న డి. ఇ. ఓ ఆఫీసునకు హాజరై 22-5-70 వరకును

# మనమూ-మన ఆరోగ్యం

## గుండె నొప్పి

## MYOCARDIAL INFACTION

**డాక్టర్ రామారావు,** ప్రజావైద్యశాల విజయవాడ-2.

గుండెకు రక్తప్రసరణ సరిగా లేకపోవటం వల్ల, గుండె కండరంలో రక్త ప్రసరణ లేని భాగం చనిపోవచ్చు. దానినే **Myocardal Infection** అంటారు "కొరొనరి" నాళాలద్వారా గుండెకు రక్త ప్రసరణ జరుగుతుంది. ఈ నాళాలలో రక్తం గడ్డ కట్టడం వల్ల గాని ఎథిరోమా ఏర్పడడం వల్లగాని గుండెకు రక్తం అందకపోవచ్చు. కొంత కాలంలో (2, 3 నెలల్లో) ప్రక్కనున్న రక్త నాళాలు అభివృద్ధిచెంది దెబ్బతిన్న భాగానికి రక్త ప్రసరణను పునరుద్ధరిస్తాయి.

**లక్షణాలు :** ఎక్కువ మందిలో గుండె నొప్పితో ప్రారంభమవుతుంది. **Angina** లోవలెనే యీనొప్పి**Sternem** వెనుక ప్రారంభమౌతుంది. నొప్పి కూడా అలాగే ఉంటుంది. కాని విశ్రాంతివలనగానీ, **Nitrates** వల్లగాని నొప్పి తగ్గదు. గుండె దెబ్బతిన్న పరిధినిబట్టి నొప్పి తీవ్రత, కాలపరిమితి ఆధారపడి ఉంటాయి. ఒక గంటనుండి అనేక గంటలవరకు ఈ నొప్పి ఉండవచ్చు. కొద్దిపాటి నొప్పి 2, 3 రోజులుండవచ్చు. ఈ నొప్పి సామాన్యంగా అకస్మాత్తుగా వస్తుంది. కాని కొద్ది మందిలో 1-7 రోజుల ముందునుండి బాగా నీరసం, త్వరగా అలసట చెందటం, అప్పుడప్పుడు ఆయాసంగా ఉండటం, పొట్టపైభాగంలో బాధగాఉండటం, ఎక్కువచెమటలుపోయటం లాంటి లక్షణాలు కనిపించవచ్చు. కొద్ది నొప్పితో ప్రారంభమై క్రమంగా హెచ్చుకావచ్చు. తీవ్రమైన నొప్పితో ప్రారంభం కావచ్చు. నొప్పితోపాటు చెమటలు, ముఖం పాలిపోవటం, మానసిక గందరగోళం ఉంటాయి. నొప్పి ఎంత ఎక్కువసేపు ఉంటే, వ్యాధి అంత తీవ్రమైనదిగా భావింపవచ్చు.

**Shock:** చాలా కేసుల్లో రక్తపోటు కొదిగా తగ్గుతుంది. కొన్ని సందర్భాలలో రక్తపోటు బాగా పడిపోవటం, నాడి బలహీనపడటం జరుగుతుంది

**Left Ventri cular Paillure:** కొన్ని సందర్భాలలో ఎడమ జఠరిక తన పని చేయలేక పోవటంవల్ల ఊపిరితిత్తుల వాచి ఆయాసము, గురక రావచ్చు. కొన్ని సందర్భాలలో రోగి అకస్మాత్తుగా చనిపోవచ్చు. గుండె క్రమం తప్పటంవల్ల గానీ, సంకోచింప లేక పోవటం వల్లగానీ ఊపిరితిత్తులలో పెద్ద రక్తనాళానికి నెత్తురుగడ్డలు అడ్డుపడటం వల్లగానీ ఇలా జరగవచ్చు.

సెతస్కోపుతోవిన్నపుడు మొదటి 'హార్టుసౌండ్'స్పష్టంగా వినిపించకపోవచ్చు. కొన్నిసందర్భాలలో 'గేలప్ రిథమ్' వినిపించవచ్చు. రెండు మూడురోజుల్లో **PERICARDIAL RU** వినిపించవచ్చు. రెండవ రోజుకల్లా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. (100 F -102 F వరకు) 3-4 రోజుల్లో ఎక్కువయి 6 రోజుకు తగ్గుతుంది.

**ECG:** గుండెలో దెబ్బతిన్న భాగాన్నిబట్టి **ECG** లో కొన్నిమార్పులు వస్తాయి.

రక్తపరీక్షలు : రక్తంలో తెల్లకణాల సంఖ్య పెరుగుతుంది **B. T. R** కూడా పెరుగుతుంది. రక్తంలో **Scot** పరిమాణం పెరుగుతుంది. మామూలుగా 10-40 **Units/ml** వుంటుంది 12 నుండి 48 గంటల తర్వాత యీ పెరుగుదల కనిపిస్తుంది వారం తరువాత మళ్ళీ మామూలు పరిమాణానికి వస్తుంది.

రక్తంలో **C'P K.** పరిమాణంకూడా 6 గంటల్లో పెరుగుతుంది 48 గంటల తరువాత మామూలుకు వస్తుంది. (నార్మల్ 0-4 యూనిట్స్ / ml.)

**చికిత్స:** ముందుగా నొప్పి తగ్గించటం అవసరం ఇందుకోసం **MORPHIA 15-30 Mgl. V** గానీ **I. M** గానీ ఇవ్వవచ్చు. కొంత మందిలో మార్ఫియావల్ల వాంతులు రావచ్చు. అటువంటప్పుడు 'పెథిడిన్' (100 M G) ఇవ్వవచ్చును. **SARBDTRATS** 25-1/2 మాత్ర నాలుక క్రింద ఉంచి చప్పరించటం వల్ల కొంత ఉపయోగం ఉండవచ్చు.

**PERSATIN** పూటకు 2 చొ॥న రోజుకు 6 మాత్రలు వాడవచ్చు.

ఆయాసంగానీ**Cynosis** కానిఉంటే ఆక్సిజన్ ఇవ్వటం అవసరం. మానసికంగా, శారీరకంగా పూర్తి విశ్రాంతిఅవసరం కాంప్లికేషన్స్ ఏమీ లేకపోతే 3, 4 రోజులతర్వాత కొద్దిపాటి చలనాన్ని క్రమేణ అనుమతించవచ్చు. వ్యాధి తీవ్రతనుబట్టి 3 నుండి 6 వారాలవరకు విశ్రాంతి అవసరం. తరువాత క్రమంగా గుండె భరింపగలంతవరకు పని పెంచటం అవసరం గుండె క్రమం సరిగా లేనపుడు **Quinidlne**గాని**Procaneam did** గాని వాడతారు.

**Anti Coagulents:** రక్తం గడ్డ కట్టకుండా ఉంటే మందులు అవసరమా కాదా అన్న విషయం వివాదాస్పదంగా ఉంది.ఈ మందుల **Povlmonary Emgorlism** లాటి కాంప్లికేషన్లు రాకుండా నివారించేందుకు ఉపకరిస్తాయి.

ఆహారం: మొదటి రెండు, మూడురోజులుకాంప్లికేషన్ ఉన్న కేసుల్లో అవి కంట్రోల్ అయేవరకు తేలికగా జీర్ణమయ్యే ద్రవ పదార్థాలే తీసుకోవటం అవసరం. తరువాత క్రమంగా ఆహారాన్ని పెంచవచ్చు. తర్వాత కూడా పొట్టనిండా తినటం నిషిద్ధం.

---

రిపోర్టింగు ఆర్డరుకొరకు వేచియుంటిని. డి. ఇ. ఒ గారు 22-5-70న రిపోర్టింగు ఉత్తరు ఇచ్చినారు. ఈ 22 రోజుల ట్రాన్సిట్ పిరియడు శలవుగా పరిగణింపబడునా? డ్యూటీగా పరిగణించబడునా? అనుకూలమైన రూల్సుతో వివరించండి.

జవాబు :- అధికారులు జారీ చేయవలసిన రిపోర్టింగు ఉత్తరువు జారీకి 22 రోజులు పట్టుట మీ దోషము గాదు. యఫ్. ఆర్ 106 క్రింద జారీచేయబడిన సహాయక నిబంధన 5 (1)లోని ఆదేశముల మేరకు గరిష్ట పరిమితిగా వాడుకొనవలసిన 30 రోజుల జాయినింగు టైమ్‌లో, 22 రోజులు, మీకు జాయినింగు టైముగా **Head of the Department** మంజూరు చేయుటకు అవకాశముంది-అందుకొరకు కృషి చేసి ఫలితమును పొందండి.

# నియమ నిబంధనలు

# వేతన స్థిరీకరణ

(పే ఫి క్సే ష న్)

శ్రీ బి. నరసింహారావు

ఉద్యోగులు తమ బాధ్యతా నిర్వహణకు ప్రతిఫలంగా ప్రతి నెలా జీతం పొందుతారు. జీతంలో రెండు ప్రధాన భాగాలున్నాయి. వేతనము (పే); భత్యము(అలవెన్సు).

వేతన ప్రమాణము( పే స్కే లు )లో ఉద్యోగి పొందే మొత్తం వేతనం. ప్రాథమిక నియమం (ఫండమెంటల్ రూల్) 9 (21) ప్రకారం ప్రత్యేక వేతవము (స్పెషల్ పే), వ్యక్తిగత వేతనము (పర్సనల్ పే) మొ॥వి వేతనంలో భాగాలౌతాయి.

ఒక పోష్టుకుగాని, ఉద్యోగానికిగాని బాధ్యతలో ఉన్న ప్రత్యేక కష్టం వల్లగాని లేక అదనపు బాధ్యతలు నిర్వహించవలసి ఉండడం వల్లగాని వేతనానికి అదనంగా ఇచ్చే వేతనం ప్రత్యేక వేతనం. (యఫ్.ఆర్) 9 (25)

వేతన ప్రమాణం (పేస్కేలు) మారినప్పుడుగాని, ఇతర కారణాల వల్లగాని ఉద్యోగానికి వచ్చేనష్టాన్ని పూరించడానికి ఇచ్చేఅదనపు వేతనము వ్యక్తిగత వేతనము (యన్.ఆర్.9(23) ఇది భవిష్యత్తులోవచ్చే ఇంక్రిమెంట్లలో కలిసిపోతుంది.

భత్యాలలో చాలా రకాలున్నాయి. అందులో ముఖ్యమైంది కరువు భత్యం (డియర్‌నెస్ ఎలవెన్స్).

జీవన వ్యయం పెరగడంవల్ల ఉద్యోగులుపడే ఇబ్బందులను, కష్టాలను పరిహరించడానికి ఇచ్చే భత్యం. ధరల పెరుగుదలవల్లా, ద్రవ్యోల్బణంవల్లా కరువు భత్యం అవసరమౌతుంది. కరువుభత్యంతో కలిపిన వేతన ప్రమాణాలు (డి. ఎ. మెర్జిడు పేస్కేల్స్) రాకపూర్వం మనరాష్ట్రంలో కరువుభత్యం అంచెలు (శ్లాబ్స్)గా వుండేది.

ఉదా : రు. 90లోపు వేతనం వారికి డి. ఎ రు 71

రు. 90-149 వేతనం వారికి రు. 120, రు. 150-209 వేతనం వారికి 144 ప్రస్తుతం మనకరువుభత్యం వేతనంలో శాతంగా వున్నది. రు. 300 వరకు వేతనం వారికి 50శాతం ఆపై వేతనం వారికి 37శాతం.

కరువు భత్యం జీవన వ్యయసూచికకు అనుబంధింపబడి ఉండాలి. ప్రస్తుతం మనంపొందే జీతంలో వేతనం, కరువు భత్యం ఉన్నాయి.

## వే త న స్థి రీ క ర ణ

వేతన ప్రమాణం (పేస్కేలు) మారినప్పుడు వేతన స్థిరీకరణ అవసరమౌతుంది. ఉదా:- ప్రమోషన్ పొందటం, ఒక స్కేలునుండి ఇంకోస్కేలుకు మారటం మొ॥) ఈ పద్ధతి యఫ్. ఆర్. 22లో వివరింపటడింది.

**ప్రమోషన్ పొందినపుడు :** కొత్త స్కేలులోని ప్రారంభ వేతనం (మినిమం పే) కన్న పాతస్కేలులో ఉద్యోగి వేతనం తక్కువైనపుడు కొత్తస్కేలులో అతని వేతనం ప్రారంభ వేతనంవద్ద స్థిరీకరింపబడుతుంది. ఉదా:- రు250-400 స్కేలులో రుం 300 వేతనం ఉన్న సెకండరీగ్రేడ్ టీచర్ రు 320-580 బి, యిడి స్కేలుతో ప్రమోట్ అయ్యాడనుకుందాం. ఇప్పుడు పాత స్కేలులోని అతని వేతనం రు 300, కొత్త స్కేలులోని వేతనంకన్న రు 320 కన్న తక్కువ. అందువల్ల రు 320-580 స్కేలులో అతని వేతనం రు 320గా స్థిరీకరింపబడుతుంది.

అలాగాక కొత్త స్కేలులోని ప్రారంభ వేతనంకన్న పాత స్కేలులోని ఉద్యోగి వేతనం ఎక్కువైనపుడు యఫ్. ఆర్ 22 (ఎ)లోని 1, 2 ఉపనియమాల ప్రకారం రెండు పద్ధతులలో జరుగుతుంది.

### I కొత్తపోష్టు అదనపు బాధ్యతలుకలిగిఉన్నప్పుడు

కొత్త స్కేలులో ఉద్యోగి వేతనం పాతస్కేలులోని అతని వేతనానికి పై స్టేజిలో స్థిరీకరించబడుతుంది. పాత స్కేలులోని ఉద్యోగి వేతనం క్రొత్తస్కేలులో స్టేజి అయినప్పుడు దాని తరువాతి స్టేజిలో అతని వేతనం స్థిరీకరింపబడుతుంది.

ఉదా : బి. యిడి. స్కేలు రు 320-580 లో రు 490 వేతనం ఉన్న ఒక ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయుడుగా రు 430-800 స్కేలులోనికి ప్రమోట్ అయ్యాడు. రు 490 క్రొత్త స్కేలులో ఒక స్టేజి ఐన రు 510 లో అతని వేతనం రు 430-800 లో స్థిరీకరింపబడుతుంది.

పాత స్కేలులోని ఉద్యోగి వేతనం క్రొత్తస్కేలులో స్టేజికానప్పుడు అతన వేతనం క్రొత్తస్కేలులో ఆ వేతనానికి తర్వాత వచ్చేస్టేజిలో స్థిరీకరింపబడుతుంది. ఉదా - పై ఉదాహరణలోని ఉపాధ్యాయుని వేతనం రు. 320-580 స్కేలులో రు. 475 రు. 430-800 స్కేలులో రు. 475 ఒకస్టేజికాదు. రు. 470 ఒకస్టేజి కాబట్టి దానితర్వాత స్టేజిఐనా రు. 490 లో అతని వేతనం స్థిరీకరింపబడుతుంది.

### II క్రొత్తపోస్టులో అదనపు బాధ్యతలు లేనప్పుడు

పాతస్కేలులో ఉద్యోగి వేతనం దగ్గరే క్రొత్త స్కేలులో అతని వేతనం స్థిరీకరింపబడుతుంది.

పాత స్కేలులో ఉద్యోగి వేతనం క్రొత్తస్కేలులో ఒక స్టేజి ఐతే అతని వేతనం క్రొత్త స్కేలులో ఆ స్టేజివద్దే స్థిరీకరింపబడుతుంది. ఉదా:- బి. యిడి. స్కేలు 320-580 లోని ఉపాధ్యాయుడు సెలక్షన్ గ్రేడ్ రు. 430-800 లోనికి మార్చబడ్డాడు. పాతస్కేలులో అతనివేతనం రు.490: క్రొత్తస్కేలులో అదిఒకస్టేజి. కాబట్టి క్రొత్తస్కేలులోఅతనివేతనం రు. 490గా స్థిరీకరింపబడుతుంది.

పాతస్కేలులో ఉద్యోగి వేతనం కొత్త స్కేలులో ఒక

స్టేజి కానప్పుడు కొత్త స్కేలులో అతని వేతనం అంతకు క్రింది స్టేజిలో స్థిరీకరింపబడుతుంది. మిగిలినది పర్సనల్ పేగా నిర్ణయింపబడి తరువాత ఇంక్రిమెంటులో కలిసిపోతుంది. ఉదా:- ఉపాధ్యాయుని జీతం రు. 320-580 స్కేలులో రు. 475 అనుకొందాం. అది రు. 430-800స్కేలులో ఒకస్టేజికాదు. కొత్త స్కేలులో రు. 470 ఒకస్టేజి అందువల్ల అతని వేతనం రు.430-800లో రు. 470గా స్థిరీకరింపబడుతుంది. మిగిలిన రు 5లు పర్సనల్ పేగా నిర్ణయింప బడుతుంది. అది తరువాత ఇంక్రిమెంటుతో కలిసి పోతుంది

అయితే ఒకపోస్టు అదనపు బాధ్యతలు కలిగి వున్నదా లేదా అనేది నిర్ణయించటం ఎట్లా ? యఫ్. ఆర్.లో దీనికి సంబంధించి ఏమీచెప్పబడలేదు. కొత్తపోస్టు పాతపోస్టుకన్నా ఎక్కువ స్కేలుకలిగి వున్నప్పుడు అదిఅదనపు బాధ్యతలు కలిగి ఉన్నట్లుగా మనం లెక్కింపవలసివుంటుంది. లేకపోతే దానికి ఎక్కువ స్కేలు నిర్ణయింపబడదుగదా!

## ఉద్యోగి కోర్కెపై కొత్తపోస్టుకు మారటం

యఫ్. ఆర్ 22 (ఎ)కి 3వ ఉప నియమం ఒకటి చేర్చబడింది. దాని ప్రకారం ఉద్యోగి తన కోరికపై కొత్త పోస్టుకు వెళ్ళినపుడు అతని పాత స్కేలులోని వేతనానికి రక్షణ ఉండదు (కొత్త పోస్టులోని స్కేలు ఉద్యోగి పాతస్కేలు కన్న తక్కువైనప్పుడే ఈ ప్రశ్న ఉత్పన్న మౌతుందని వేరే చెప్పనవసరం లేదు) కొత్త పోస్టులోని తుదివేతనం (మ్యాగ్జిమంపే) పాతస్కేలులోని అతని వేతనంకన్న తక్కువైనపుడు కొత్తస్కేలులో అతని వేతనం తుది వేతనంవద్ద స్థిరీకరింపబడుతుంది.

ఉదా:- రు 320-580 స్కేలులో రు 446 వేతనం ఉన్న ఒక ఉపాధ్యాయుడు తన కోరికపై కావాలని రు 250-400 సెకండరీ గ్రేడ్‌లోనికి వచ్చాడు. అప్పుడు అతని వేతనం రు. 250-400లో తుది వేతనమైన రు 400 వద్ద స్థిరీకరింపబడుతుంది. అంటే అతనికి అప్పుడు వచ్చే రు 46 నష్టంలేక భవిష్యత్తులో ఇంక్రిమెంట్లు రాకపోవడంవల్ల వచ్చే నష్టం ఎంతో ఉంటుంది.

తనకు ఆర్థికంగా ఎంతో నష్టం కలిగించే ఇలాంటి హేతు రహితమైన పనిని ఏ ఉద్యోగీ చేయడు. కాని కొన్ని అసాధారణమైన ప్రత్యేక పరిస్థితులతో ఎవరైనా అలాచేస్తే ఆయన తనకు కలిగే ఎంతో నష్టాన్ని భరించ వలసి ఉంటుంది.

ప్రాథమిక నియమం 15 (ఎ) ప్రకారం ఒక ఉద్యోగిని అతను పనిచేస్తున్న స్కేలు కన్న తక్కువ స్కేలు మార్చే వీలు లేదు. ఉద్యోగి అసమర్థత, చెడు ప్రవర్తన వల్లనూ లేక అతను వ్రాత పూర్వకంగా చేసిన అభ్యర్థన వల్లనూ మాత్రమే ఒక ఉద్యోగి అతనాపని చేస్తున్న స్కేలు కన్న తక్కువ స్కేలుకు మార్చవచ్చు.

## వేతన పునర్ స్థిరీకరణ (పేరీఫిక్సేషన్)

మనం జాగ్రత్తగా గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన నియమం ఒకటి ప్రాథమిక నియమాలలోవున్నది. అది 31 వ నియమంలోని 2వ ఉపనియమం. క్రొత్తస్కేలులోనికి పోయిన ఉద్యోగికి ఆ స్కేలులోనికిపోయిన కొంతకాలం తర్వాత పాత స్కేలులో ఇంక్రిమెంటుపొందే అర్హతవుంది, అలాఇంక్రిమెంటు పొందదంవల్ల క్రొత్తస్కేలులో అతనికి లాభంకలిగే అవకాశం ఉన్నప్పుడు ఆ ఉద్యోగి ఈ నియమం ప్రకారం పాతస్కేలులో ఇంక్రిమెంటుపొంది ఆ వేతనం ప్రాతిపదికగా క్రొత్త స్కేలునూ తన వేతనాన్ని తిరిగి స్థిరీకరింప (రీఫిక్స్) చేయించుకోవచ్చు.

ఉదా :- రు 250-400 స్కేలలో రు 330 వేతనం గల ఉపాధ్యాయుడు 1-2-77న రు 320-580 స్కేలులోనికి ప్రమోట్ అయ్యాడు. అప్పుడు అతని వేతనం రు 320-580లో రు 334గా స్థిరీకరింపబడుతుంది. కాని అతనికి 1-4-77నాడు పాత స్కేలులో ఇంక్రిమెంటు వస్తుంది. అంటే 1-4-77నాడు పాతస్కేలులో అతని వేతనం రు 340 అవుతుంది. దానిప్రకారం కొత్త స్కేలుకు మారితే రు320-580లో అతని వేతనం రు 348 వద్ద స్థిరీకరింపబడుతుంది. ఇది అతనికి లాభదాయకం. కాబట్టి ఉపాధ్యాయుడు 1-2-77న రు 334గా తన వేతనాన్ని రు 320-580లో స్థిరీకరింపజేసుకొని 4-4-77న పాతస్కేలులో ఇంక్రిమెంటుపొంది కొత్త స్కేలులో తన వేతనాన్ని రు 348గా తిరిగి రీఫిక్స్ చేయించుకోవచ్చు.

ఇలా జరిగినప్పుడు ఉద్యోగి కొత్త స్కేలులో తనవేతనం తిరిగి స్థిరీకరించుకొన్నప్పటినాడు మాత్రమే అతను కొత్త స్కేలులోకి వచ్చినట్లు భావింపబడుతుంది. అంటే అతని ఇంక్రిమెంటు తేదీ రీఫిక్స్ చేయించుకొన్న తేదీ అవుతుంది.

# ఛార్జిషీటు

తాతినేని పుల్లారావు, హైదరాబాద్.

(జంటనగరాల్లోని ప్రైవేటు పాఠశాలల్లోని ఉపాధ్యాయుల స్థితిగతులను పరిశీలించి నెలరోజుల్లో నివేదిక సమర్పించవలసిందిగా ప్రభుత్వం ఒకకమిటీని నియమించిన విషయం పాఠకులకు విదితమే. కాని సంవత్సరాలు గడచినా మేనేజిమెంట్ల అక్రమాలపై నివేదిక బయటికి రావటంగాని, ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రతకు, సంక్షేమానికి చర్యలు తీసుకోవటంగాని జరగలేదు. ఆతర్వాత మలక్‌పేటలోని ఒకప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులపై మేనేజిమెంటు దౌర్జన్యం జరిపిన విషయం పత్రికల్లో వచ్చిందికూడా. ఇట్టిఅవాంఛనీయ పరిస్థితి కొనసాగకుండా ఉండేందుకుగాను రాబోవు విద్యాబిల్లులోనైనా తగుఅవకాశాలు కల్పించాలనికోరుతూ ప్రభుత్వ దృష్టికి, ఈఅంశాలను తెస్తున్నాము. ఇవిఉపాధ్యాయ సంఘాలలెజిస్లేటర్ల అవగాహనకుకూడా తోడ్పడతాయని విశ్వసిస్తున్నాము.)-సం॥

దాదాపు మిలియను సంవత్సరాలనుండి మనిషి మనిషిగా బ్రతుక నారంభించాడు. రాజ్యాలు, సంఘాలు వెలసినయ్. దేశాలు ఏర్పడినయ్. దేశభక్తులు, సైంటిస్టుల పుణ్యమాయని మానవుడు పాతరాతి యుగంనుండి రాకెట్టు యుగంలోకి ప్రవేశించాడు. కొండగుహల్లో జీవించినవాడు అద్దాలమేడల్లో విహరిస్తున్నాడు. భూమండలం నుండి చంద్ర మండలానికి యెగురుచున్నాడు. ఇదంతామనిషి మేధస్సు సాధించిన అభివృద్ధి ఈ అభివృద్ధిలో చదువు సంధ్యల పాత్ర చాలగొప్పది.

అన్ని రంగాలతోబాటు యీ విద్యాభివృద్ధిని సర్వతోముఖంగా సాధించేందుకై మనపెద్దలనేక 'మార్పులు'-'చేర్పులు'

చేశారు, చేస్తున్నారు. వెనకటి చదువుకూ, యిప్పటి చదువుకూ చాల తేడాను చూపిస్తున్నారు (ప్రణాళికల్లో). మనిషి కనీస వసరాలు కూడు, గూడు, గుడ్డ, చదువులందించవలసిన బాధ్యత మన ఏలికలపై నున్నది, ఇంకా 75% నిరక్షరాస్యులు-90% దరిద్రులూ మన దేశంలో ఉన్నారని ప్రభుత్వంవారి సర్వేరికార్డులు చెబుతున్నవి. మరి యీ జరిగిన అభివృద్ధికి తృప్తి పడితే సరిపోతుందా? పూర్తిగా అభివృద్ధి చేసే సత్తువ ప్రభుత్వానికి లేదా? ఈ 75% నిరక్షరాస్యత నిర్మూలనకై తగినన్ని పాఠశాలలనెందుకు ప్రారంభించరు? ఉపాధ్యాయులు లేకనా? నడిపే స్తోమతలేకనా? నిరుద్యోగ సమస్య కొంతవరకైనా తీరునుగదా! అందరూ విద్యావంతులైతే ప్రభుత్వానికేమైనా యిబ్బందా? విజ్ఞానాభివృద్ధి, దేశాభివృద్ధి ప్రభుత్వ ధ్యేయంకాదా? ఇదే న్యాయమైతే యీ కార్యక్రమాన్ని వెంటనే చేబట్టాలి.

'విద్య అనేది మానవునికి మూడవ నేత్రం వంటిది. విద్యాశాలలు పవిత్రాలయాలు. ఉపాధ్యాయులు దేశానికి వెన్నెముక లాంటివారు. ఉజ్వలమైన భవిష్యత్తును తీర్చి దిద్దవలసినవారు.' అని వుపన్యాస వేదికపై చాలామంది పైకెత్తుతున్నారు.

కాని, విద్యాభివృద్ధి సాధక సంఘాలపేరుతో కొన్ని ప్రైవేటు మేనేజిమెంట్లు కొన్ని పాఠశాలలను నడుపుతున్నవి. వాటికి ప్రభుత్వం గుర్తింపునిస్తోంది. అయితే మన యీ'మేనేజిమెంట్లు' చిన్న చిన్నసామ్రాజ్యాలుగా తయారయ్యాయి.తుదకు ప్రభుత్వ రూల్స్‌ను, ప్రభుత్వాన్నికూడ ఖాతరు చేయటంలేదు. ఈ సందర్భంగా, యీ మేనేజిమెంట్ల పాఠశాలల్లో ఉపాధ్యాయులపై తెరవెనుక జరిగే అమానుష కృత్యాలు కొన్నింటిని మీ ముందుంచబోతున్నాను. సానుభూతితో పరిశీలించి, పరిష్కారానికి తోడ్పడ గలరని ఆశిస్తున్నాను.

అవి : 1. బానిస వ్యాపారులు చేసుకునే ఎగ్రిమెంట్సు మాదిరిగానే ఉపాధ్యాయులతో ఆత్మహత్యా సదృశమైన నిబంధనలకు ఒప్పించి నియామక ఉత్తర్వుల నివ్వటం దీనిమూలంగా ఉపాధ్యాయులను నిష్కారణంగా ఎప్పుడైనా తీసివేయుటకు మేనేజిమెంటు అధికారము కలిగి ఉంటుంది.

2. 'కన్సాలిడేటెడ్' జీతాల మీద ఉద్యోగాలిస్తారు. అవైనా బంధువులకో, లంచాలిచ్చిన వారికి మాత్రమే.

3. ఆ యిచ్చే కొద్ది జీతాలు 3,4 నెలలకోసారి యిస్తుంటారు.

4, 'రూల్స్'అందరికీ ఒకటిగా వర్తించవంటారు.స్కూలు తమ సొంత ఆస్తంటారు. న్యాయాన్ని అడిగితే వెళ్ళిపొమ్మంటారు. గవర్నమెంటుకు 'అపీలు' చేసుకుంటే, అధికారులకు లంచాలిచ్చి పనికాకుండా చేస్తారు.

5. సర్వీసు రిజిష్టరులుండవు. సర్వీసు రెగ్యులరైజేషన్ చేయరు. ఇంక్రిమెంట్లు యివ్వరు. వెయిటేజి సరేసరి. క్వాలిఫికేషన్స్‌నుబట్టిగ్రేడ్స్ యివ్వరు.

6. ఎప్పుడుపడితే అప్పుడుఉద్యోగాలనుండి తీసివేస్తారు.

7. నాల్గవ తరగతి ఉద్యోగస్తులగతి మరీ అధోగతి, మేనేజిమెంట్ మెంబర్లు వాళ్ళ ఇళ్ళదగ్గర వెట్టిచాకిరీ చేయించుకుని, ఇష్టాన్నిబట్టి జీతం స్కూలునుండి చెల్లిస్తారు.

8. చెరపెట్టబడే అభాగినుల కథలు హృదయ విదారకంగా వుంటాయి. మానవత్వాన్నే మంటగలిపే ఈ గాథలు నాగరికతకే తలవంపులు.

9. ట్రైనింగ్ కానివాళ్ళను, రిటైరు అయిన వాళ్ళను తక్కువ జీతాలకు నియమిస్తారు.

10. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజులు వసూలు చేస్తారు.

11. వసూలు చేసిన స్పెషల్ ఫీజులు బడి కొరకుగాక మేనేజిమెంటు సొంత భోగాలకు దుర్వినియోగం చేస్తారు.

12, ఈ ఉపాధ్యాయులకు "ప్రావిడెంట్ ఫండ్ స్కీమూ" "లిబరలైజ్‌డ్ పెన్షను స్కీమూ, ఏవీ ఉండవు. ఇదేమి అన్యాయమంటే క్రమశిక్షణకు భంగమని చర్యలకు పూనుకొంటారు.

13. 'ఎయిడ్' కోసం ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టరు. 'ఎయిడ్' తీసుకుంటే 'ఆడిట్' చేస్తారట. వీళ్ళ ఆటలుసాగవట.

14. సరైన విద్యాబోధన జరగాలంటే ప్రతిపాఠశాలకు ఒక వర్కుషాప్', 'వ్యవసాయ క్షేత్రం' ఉండాలి. అవిలేకపోగా విద్యార్థినుండి గ్రంథాలయాలకు, ఆటపాటలకు వసూలు చేసే ఫీజులను వారి కొరకుకాక ఇతర ఖర్చులకు వాడతారు.

15. 'మాకు న్యాయం చేయండి' అని టీచర్లు అడిగితే 'యిష్టముంటే ఉండండి. లేకుంటేపోండి, స్కూలుమూసేసి, బిల్డింగులు హోటళ్ళకో, లాడ్జింగులకో అద్దెకిచ్చుకుంటాం' అంటారు. (ఆ బిల్డింగులూ, స్థలమూ స్కూలువే అయినప్పటికీ.) ఈ విధంగా ఎన్నో అమానుష కృత్యాలు జరుగుతున్నవి.

'ఐకమత్యమే మహాబలం' అని పిల్లలకు చెప్పటంతోనే సరిపుచ్చక సంఘాలు పెట్టుకుందేవాటిని మేనేజిమెంట్లూ, ప్రభుత్వమూ గుర్తించవు. ఖాతరు చెయ్యవు.

కాని, 'భారత రాజ్యాంగంలోని 19 (సి) అధికరణము ప్రకారము సమిష్టి ప్రయోజనాల సాధనకు, పరిరక్షణకు, ఒక సంఘంగా ఏర్పడుహక్కు ప్రతిపౌరునకు కలదు. వృత్తిపరమైన తమ ప్రయోజనాలకోసం ఉద్యోగులు ఒకసంఘంగా రూపొందటం రాజ్యాంగ సమ్మతం' అన్నది మరుగునపడింది.

ఈ విషయాలను కొన్ని అధికార, అనధికార సంఘాలు కలసి ప్రభుత్వ దృష్టికి తెస్తూ, వత్తిడి చేసినయ్. ప్రభుత్వం న్యాయం చేస్తామంటూనే వుంది. ఇన్నేండ్లనుండి ఎందరో మంత్రులు, అధికారులు -వచ్చారు, పోయారు కూడా. ఏదైనా మంచిచేయాలంటే చిత్తశుద్ధి వుండాలిగదా! అందుకే బానిసలుగా తయారు చేసే యీ బానిసల గతి ఇన్నేళ్ళుగా ఇలాగే వుంది.

పస్తులతో భయభ్రాంతులతో బానిసలుగా బ్రతికే యీ బతుక్కి కారణం ఏమిటి? విద్యావ్యవస్థలో ఈ దుర్మార్గం ఎన్నాళ్ళు? మేనేజిమెంట్లు వేలాది వుపాధ్యాయుల జీవితాలను బలిగొంటుంటే ప్రభుత్వానికెందుకీ ఉదాసీనత!

సోదరులారా! సంఘటితంకండి! ధైర్యంతో ముందుకు సాగండి! మనకాళ్ళమీద మనంనిలబడితేనే ఎప్పటికైనాముక్తి!

# ధర్నాలు, నిరాహారదీక్షలు, విజయాలు

## శ్రీ యల్. సోమరాజుగారి బదిలీ రద్దు
## ఆమరణ నిరాహారదీక్ష విరమణ

తూ. గో. జిల్లా పిఠాపురం సమితి ఉపాధ్యాయుడు శ్రీ యల్. సోమరాజుగారు బ్రాంచి పోస్టుమాష్టరుగాకూడా పనిచేయుచున్నారు. వారిని జల్లూరునుండి ధర్మవరం 35 కి.మీ. దూరం బదిలీ చేశారు. బ్రాంచి పోస్టుమాస్టర్లకు తిరిగి యథాస్థానమునకు మార్చమని ప్రభుత్వం రెండు ఉత్తర్వులు ఇచ్చినా మేనేజిమెంటు వాటిని అమలు జరుపలేదు. తిరిగి పంచాయితీ రాజ్ మంత్రిగారు శ్రీ సోమరాజుగారిని జల్లూరు వెంటనే బదిలీచేయమని మార్చి 24న ఉత్తర్వు యిచ్చినా స్పెషలాఫీసరు దానినికూడా ఖాతరు చేయలేదు. సదరు ఉపాధ్యాయుడు, సమితి, జిల్లాశాఖలు అధికారులను దఫదఫాలుగా కలిసినా ప్రభుత్వ ఉత్తర్వులు అమలు జరుగలేదు.

గత్యంతరంలేని పరిస్థితులలో జిల్లాశాఖ అధ్వర్యంలో శ్రీ సోమరాజుగారు నిరాహారదీక్షకు పూనుకొని మేనేజిమెంటుకు జిల్లా కలెక్టరుకు ఏప్రిలు 25నతెలిపారు. మే 1 లోపుగా సమస్య పరిష్కారం కానిచో మే 2 నుండి ఆ మరణ నిరాహారదీక్షకు తేదీ నిర్ణయించిరి.

అయినా స్పెషలాఫీసరు పలుకలేదు. మరో దారిలేక శ్రీ సోమరాజుగారు స్పెషలాఫీసరు (కాకినాడ ఆర్.డి.ఓ.) ఆఫీసు ముందు మే 2వ తేదీ నుండి ఆ మరణ నిరాహారదీక్ష ప్రారంభించిరి. రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి దీక్షను ప్రారంభించిరి. జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ పి. బి. ముత్తారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణరాజు నాయకత్వము వహించిరి. జిల్లాయందలి వివిధ సమితులనుండి వచ్చిన ఉపాధ్యాయులు రిలే నిరాహారదీక్షలు జరిపిరి.

జిల్లా పరిషత్ రివ్యూకమిటీ సమావేశంలో సభ్యులు నిరాహారదీక్ష విషయం ప్రస్తావించారు. ప్రతినిధి వర్గాలు జిల్లా, కలెక్టరు, పి.ఎ.;కోపరేటివ్ శాఖామాత్యులు శ్రీ బత్తినసుబ్బారావుగారిని తదితరులను కలిసిరి.

నిరాహారదీక్ష విరమింపజేయ వలసిందిగా అధికారులతో, శాసనసభ, శాసనమండలి సభ్యులు శ్రీయుతులు కె. ప్రభాకర రావు, వి. వెంకటరావు, వై. సూర్యనారాయణ, సి. హెచ్. వి.రత్నం, సి.వి.కె. రావు, కొల్లూరి కోటేశ్వరరావు, తదితరులు కృషి చేసిరి. శిబిరమునకు వచ్చి సందర్శించిరి. 2 వ రోజు కూడా దీక్ష కొనసాగింది. రిలే నిరాహార దీక్షలో శ్రీ ఎ. సత్యనారాయణరాజు, శ్రీఆర్.సూర్యారావుగారులు,పాల్గొనిరి. పురప్రముఖులు, ప్రజాసంఘాల నాయకులుశిబిరాన్ని దర్శించిరి.

దీక్ష 3 వ రోజున ప్రవేశించినది. రిలే నిరాహార దీక్షలు శ్రీ జి. శ్రీరామమూర్తి. శ్రీ కె. నరసింహమూర్తి, శ్రీ డి.మీరా సాహెబ్ గారలు పాల్గొనిరి. విద్యార్థి సంఘపక్షాన, జిల్లా యన్. జి. ఓ. సంఘ పక్షాన అధికారులతో రాయబారములు జరిగినవి.

చివరకు అధికారులు కదిలి, శ్రీ సోమరాజుగారిని జల్లూరుకు బదిలీచేస్తూ ఉత్తర్వులు ఇచ్చిరి. సదరుబదిలీ ఉత్తర్వు పిఠాపురం సమితి బి. డి. వో. విద్యావిస్తరణాధికారులు శిబిరమునకువచ్చి శ్రీ సోమరాజుగారికి అందజేసిరి. జిల్లా యన్.జి.ఓ. సంఘ కార్యదర్శి శ్రీ గిడ్డిగారు నిమ్మరసముఇచ్చి దీక్షవిరమింపజేసిరి. అధ్యక్షులు శ్రీ స్తోత్రంగారు సందేశాలు యిచ్చిరి. శ్రీయుతులు ఎ. వెంకటస్వామి, పి. బి. ముత్తారావు,తదితరులు మాట్లాడిరి.జిల్లాప్రధానకార్యదర్శి శ్రీ వి.సూర్యనారాయణరాజు ఆ మరణ నిరాహారదీక్షలో సహకరించిన వారికి, కార్యకర్తలకు ధన్యవాదములు తెల్పిరి.

**ఉదయగిరి సమితి :** నెల్లూరుజిల్లా, ఉదయగిరి సమితిలో సి. డి మొదటివాయిదా చెల్లింపుకు ఏప్రియల్ 3వ వారంలో ప్రత్యక్షచర్య జరుపుటకు 23-3-77న జరిగిన సబ్ కమిటీ తీర్మానానుసారం బి. డి. ఓ గార్కి, ఆర్. డి. ఓ గార్కి సమితిశాఖ నోటీసు ఇచ్చింది. దానితో సమితి ఉపాధ్యాయుల సమస్యలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడుతున్నవనీ, కోఆర్డినేషన్ సమావేశంలో అంగీకరించిన విషయాలుకూడా అమలు జరపటం లేదనీ, 1976 జూలైనెలలో చెల్లింపవలసిన మొదటి వాయిదా సి. డి చెల్లింపలేదనీ టి, టి. ఏ బకాయిలు సంవత్సరాలుగా పేరుకొని ఉన్నవనీ. టీచర్లనుండి వసూలు చేసిన సూపర్ బజార్ సభ్యత్వ రుసుం రు. 11లకు తగు రశీదులు సంవత్సరం దాటినా ఇచ్చి వుండలేదనీ, 71-72, 72-73, 73-74 సం॥ లకు ప్రావిడెంట్ ఫండ్ బోనసు చెల్లింపలేదనీ, 1-5-77 లోగా పై సమస్యలు పరిష్కారం గానిచో 3-5-77న సమితి ఆఫీసుఎదుట నిరాహారదీక్ష జరుపగలమనీ డిమాండ్ చేశారు. దాన్నిబలపరుస్తూ సమితి సమస్యల పరిష్కరింప వలసిందిగా స్థానిక యమ్. యల్. సి శ్రీ యమ్. మాధవరావుగారు అధికారులకు లేఖ వ్రాశారు. రాష్ట్ర సంఘాధ్యక్షులు టెలిగ్రాం యిచ్చారు. చివరిసారిగా 30-4-77 న సమితి స్పెషల్ ఆఫీసర్‌గారిని శ్రీ యమ్. మాధవరావు, కె. తిరుపాలు, సమితిసంఘ కార్యదర్శులు శ్రీ జి. వెంకటేశ్వర్లు, కె. నారాయణరెడ్డిగారు కలిసి సంప్రదింపులు జరిపిన ఫలితంగా సమస్యాపరిష్కారానికి ఒప్పందం కుదిరి రిలేనిరాహారదీక్ష తాత్కాలికంగా వాయిదా పడింది.

**ఉలవపాడు సమితి :-** ప్రకాశం జిల్లా, ఉలవపాడు సమితి టీచర్ల సమస్యలు గురించి 4 సమన్వయ సమావేశాల్లో పరిష్కార నిర్ణయాలు చేశారు. కాని రెండుసం.లుగా శ్రీ బి. డి. ఓ గారు ఆ సమస్యల్ని దాటవేస్తున్నారు. 8-4-77న సమితిశాఖ కార్యవర్గ సమావేశంలో ఏప్రియల్ నెలాఖరులోగా సమితి టీచర్ల 15 సమస్యలు పరిష్కరింపనిచో 1-5-77 నుండి సమితి ఆఫీసు ఎదుట నిరాహారదీక్ష జరుపుటకు నిర్ణయించటం జరిగింది. దానిపై 30-4-77న శ్రీ బి.డి.ఓ గారితో సమావేశం జరిగింది. పరిష్కృత సమస్యల్ని రివ్యూచేసి మిగిలిన సమస్యలు అరియర్స్ చెల్లింపు మే నెలాఖరులోగా పరిష్కరిస్తామని లిఖితపూర్వక హామీయిచ్చిన పిదప 1-5-77 నుండి చేయతలపెట్టిన నిరాహారదీక్షను విరమిస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. సహకరించిన వారందరికి సమితిశాఖ అభివందనలు తెల్పుతున్నది.




# ఉద్యమ వార్తలు

**తూర్పుగోదావరి జిల్లాశాఖ :** జిల్లాశాఖవిస్తృత కార్యవర్గసమావేశం 24-4-77న కాకినాడ యన్.జి ఓ హెూంలో శ్రీ పి. బి. ముత్తారావు అధ్యక్షతన జరిగింది. శ్రీ వి. సూర్య నారాయణరాజు కృషి నివేదిక సమర్పించారు. దానిపై పలువురు చర్చల్లో పాల్గొన్నారు. రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని సమీక్షించి భవిష్యత్ పోరాట కార్యక్రమాలకు అన్ని శాఖలు సంసిద్ధంగా ఉండాలనిప్రబోధించారు. ఎస్.ఎఫ్.ఐ. నాయకుడు డా॥ రమేష్ సందేశమిచ్చారు. పిదప కంపల్సరీ డిపాజిట్ పథకం వెంటనే ఉపసంహరించి నిల్వయున్న మొత్తాలను ఉద్యోగులకు చెల్లించాలని, ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ పరిమితి 60 సం॥లుగా నిర్ణయించాలని వివిధ తీర్మానాల్ని ఆమోదించారు.

**అధికారులతో రాయబారాలు :** 25-4-75న జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ కార్యదర్శి, డి.యి.ఓ, లోకల్ ఫండ్ ఎగ్జామినర్లను జిల్లా శాఖ తరపున కలిసి మెమోరాండాలిచ్చి వివిధ సమస్యలపై చర్చించటం జరిగింది. ప్రభుత్వ ఉత్తర్వులను అమలు జరిపించి శ్రీ ఎల్. సోమరాజు గారి ఆమరణ నిరాహారదీక్ష విరమింపజేయాలని జిల్లా కలెక్టర్ గార్ని కోరేరు. ఎరియర్ జీతాలు వెంటనే రిలీజుచేసి, రికవరీలునిలుపుదల చేయించాలని ఎల్. ఎఫ్. యిగార్ని కోరేరు. పి. యఫ్. స్లిప్పులివ్వాలని లోను శాంక్షన్ చేయించాలని, సీనియారిటీ లిస్టులు వెంటనే తయారుచేయించాలని. జడ్. పి. కార్యదర్శి గారిని కోరారు. ఎయిడెడ్ పాఠశాలల గ్రాంటులు రిలీజ్ చేసి బకాయిలు చెల్లించాలని, అక్రమంగా వ్యవహరిస్తున్న మేనేజర్లపై చర్యలు తీసుకోవాలని డి.యి.ఓ. గార్ని కోరారు. పై రాయబార వర్గంలో సర్వశ్రీ ఎ. వెంకటస్వామి, వి. సూర్య నారాయణ రాజు, పి.బి.ముత్తారావు, జి. చిట్టియ్య, ఎ.సూర్యారావు, జి.యు. భాస్కర రావు, ఎమ్. నాగభూషణం, ఆర్. సూర్యారావు, వై. వెంకట్రావు, ఎమ్. సూర్యనారాయణ, ఎమ్.సి. హెచ్. సత్యనారాయణ, ఎల్. సోమరాజు, టి. వెంకట్రావు ప్రభృతులు పాల్గొన్నారు.

**జిల్లా ఉపాధ్యాయ వర్గానికి విజ్ఞప్తి**

పంచాయితి సమితులు, జిల్లా పరిషత్‌లలో పని చేయుచున్న ఉపాధ్యాయులు స్వగ్రామములో వుండరాదనే ప్రభుత్వ వుత్తర్వులు ప్రకారం 1976 జూన్‌లో విస్తృతంగా బదిలీలు జరిగినది. ఉత్తర్వులకు విరుద్ధంగా బదిలీలు జరిగిన విషయము ప్రభుత్వము గుర్తించి ఒక సంవత్సర కాలము ఆ ఉత్తర్వులు తాత్కాలికముగా నిలువదల జేస్తూ పంచాయితీ రాజ్ మెమో నెం, 1441/ఎస్టా/VI (బి)/77-3 తేది 11-4-77 ద్వారా ప్రభుత్వం తెలియజేయడమైనది. ఇంతవరకు జరిగిన అక్రమ బదిలీలు వెంటనే సరిదిద్దవలసిందిగా స్పెషల్ ఆఫీసరులకు సదరు ఉత్తర్వులో ఆదేశించడమైనది. కావున బాధితోపాధ్యాయులు వెంటనే వారి స్పెషల్ ఆఫీసరులకు దరఖాస్తులు పంపు కోవలసినదిగా యు. టి. యఫ్. జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ పి. బి. ముత్తారావు, కార్యదర్శి శ్రీ కె. బ్రహ్మాజీరావు తెలియ జేస్తున్నారు.

**అమలాపురం సమితి :** సమితి యు. టి. యఫ్. పక్షాన 19-4-77న సమితి మండల వికాసాధికారి గారితో రాయబారం జరిపి కండెక్టన్స్ రీఫిక్సేషన్, సర్వీసు రెగ్యులరైజేషన్, టి.టి.ఏల చెల్లింపు మొదలగు వివిధ సమస్యలపై చర్చించటం జరిగింది. ఆ రాయబార వర్గంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణరాజు, సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ యం. నాగభూషణం, పెనుమాల వీరన్న, జి.సూర్యనారాయణ, టి. వి. ఎల్. నారాయణరావు, బి. రంగనాయకులు పాల్గొన్నారు.

**పి. గన్నవరం సమితి :** 24. 4. 77న సమితిశాఖ తరపున అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ కె. పళ్ళంరాజు, కె. బి. సత్యనారాయణమూర్తి, శ్రీ జె. వి. కృష్ణయ్య, పి. వి. నారాయణాచార్యులు శ్రీ బి.డి.ఓ గార్నికలిసి వివిధ సమస్యలకు చెందిన 15 అంశాలుగల మెమోరాండం సమర్పించి చర్చించారు తిరిగి 29-4-77న శ్రీ బి. డి. ఓ గారిని కలవగా మెమోరాండంలోని చాలాఅంశాలు పరిష్కరించటం జరిగిందని, మిగిలినవి త్వరలో పరిష్కరిస్తామని హామీయిచ్చారు.

**సామర్లకోట సమితి :** ది 16-4-77 తేదీన సామర్లకోట సమితి ఆఫీసులో బి.డి.ఒ. శ్రీ వి. సర్వోత్తమరావుగార్ని కలిసికొని కండక్టర్స్‌లకు నూతన వేతనములు చెల్లించాలని, వారికి 1-4-70 నుండి అక్టోబరు 73 వరకు రావలసిన వ్యత్యాసపు జీతము రు. 1290 లు చెల్లించాలని మొదలగు సమస్యలపై చర్చించి తగునిర్ణయాలు తీసుకొనిరి. ప్రతినిధివర్గములో కార్యదర్శులు శ్రీ వి.వి. సూర్యనారాయణరాజు, ఎ. సూర్యారావు అధ్యక్షులు శ్రీ యమ్. బలరాంమూర్తి, వై. వి. రమణ, ఆర్. సూర్యారావుగార్లు పాల్గొన్నారు.

**సామర్లకోట సమితి ఎంప్లాయీస్ కో ఆపరేటివు సొసైటీ ఎన్నికలు**

ది 16-4-77 తేదీని సమితి ఆఫీసులో అధ్యక్షులు బి.డి..ఒ.శ్రీ సర్వోత్తమరావుగారి అధ్యక్షతన సొసైటీ సభ్యుల సమావేశము జరిగినది. కార్యదర్శి శ్రీ యం. బలరాంమూర్తి గారు ప్రవేశపెట్టిన ఆడిట్ రిపోర్టులు, 77-78 సం॥ బడ్జెట్టును ఆమోదించిరి. డైరెక్టర్లుగా శ్రీ ఐ. భాగయ్యశాస్త్రి, శ్రీ వై. వి.

రము, శ్రీ కె. సోమేశ్వరరావు, శ్రీ యన్. వీరభద్రరావు గార్లు ఎన్నుకోబడ్డారు. డెలిగేట్సుగా శ్రీ డి. వెంకటరెడ్డి, శ్రీ పుట్టయ్యగార్లు, కార్యదర్శిగా శ్రీ ఐ. భాగయ్యశాస్త్రి, ట్రెజరరుగా శ్రీ యన్. వీరభద్రరావుగార్లను ఎన్నుకొన్నారు.

**సన్మానం :** రాష్ట్రప్రభుత్వ అవార్డు గ్రహీత తిప్పవరపుపాడు యు. పి. స్కూలు హెడ్మాస్టరు గారైన శ్రీ కె. జోసెఫ్ గార్కి, గూడూరు సమితికి చెందిన చెన్నూరు,ఓజిలి, గూడూరు సెంటర్ సంఘాలలో స్పెషల్ ఆఫీసర్, బి. డి. ఓ గార్ల అధ్వర్యాన ఉపాధ్యాయులచే ఘనసన్మానం చేయబడింది.

**గుంటూరుజిల్లా శాఖ :** తెనాలి మునిసిపల్ హైస్కూల్లో శ్రీ యం. రామన్నగారి అధ్యక్షతన 8-4-77న సమితి పట్టణశాఖల ప్రధాన కార్యదర్శుల సమావేశం జరిగింది. జిల్లా యు. టి. యఫ్. ప్రధాన కార్యదర్శి శ్రీ టి. అంజిరెడ్డి, వివిధ శాఖల కార్యదర్శులు ప్రవేశపెట్టిన ఉద్యమ నివేదికలు చర్చానంతరం ఆమోదింపబడ్డాయి. గుంటూరు జిల్లా పరిషత్తులో 1976 నవంబరులో ఇంటర్వ్యూలు జరిగినా నేటివరకు సెలెక్షన్ లిష్టు ప్రకటించక, ఎంతో కాలంగా ఖాళీగా వుండిన ఖాళీలను భర్తీ చేయక జాప్యంచేస్తూ విద్యాభివృద్ధిని కుంటుపరుస్తున్న జిల్లాపరిషత్తువారి నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ వెంటనే సెలెక్షన్ లిష్టులు ప్రకటించి, ఖాళీలు నింపాలని సమావేశం తీర్మానించింది. తెనాలి శ్రద్ధానంద కాలనీ పాఠశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఉద్యోగులకు భద్రతకల్పించాలనీ, అపరిష్కృత సమస్యలపై మునిసిపల్ కమీషనర్ సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలనీ సమావేశం కోరింది.

**త్యాళ్ళూరు సమితిశాఖ :** 25-4-77నత్యాళ్ళూరులో శ్రీ వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన సమితి యు. టి. యఫ్. కార్యవర్గ సమావేశం జరిగింది. ప్రధానకార్యదర్శి శ్రీరాయన్న కృషి రిపోర్టు ప్రవేశ పెట్టారు. జె. సి. టి. ఎ., పేష్టో, హైద్రాబాద్ నిరాహారదీక్షలు, ధర్నాపోరాటాల గురించి వివరించారు. నిర్బంధ రిటైర్ మెంట్‌ను, నిర్బంధడిపోజిట్ స్కీమును రద్దు చేయాలని, గుంటూరు జిల్లా సెలక్షన్ కమిటీ అనుసరించిన అక్రమవిధానాన్ని ఖండిస్తూ, ఇన్ సర్వీసు వారందరినీ సెలెక్టు చేసి, సర్వీసుభద్రత సమకూర్చాలని సమావేశంతీర్మానించింది.

**నక్కపల్లి సమితిశాఖ :** విశాఖజిల్లా నక్కపల్లి బి డి.ఓ.గారితో సమితిశాఖ 16-4-77 న టీచర్ల వివిధ సమస్యలపై రాయబారం జరిపింది. దానిపై శ్రీ బి. డి. ఓ. గారు 50 శాతం ఏ.డి.ఏ. విషయం హైదరాబాద్‌కు వ్రాశామని రాగానే ఇస్తామని, ఇంక్రిమెంట్లు, టి.ఎ. బిల్లులు వెంటనే చెల్లిస్తామని, శ్రీ దుర్గాదాస్‌ను (గ్రేడ్ II హిందీపండిట్) వెంటనే నియమిస్తామని, నిర్బంధ రిటైర్ మెంట్‌కు గురిచేసిన శ్రీ నరసింహ రాజుగారి రికార్డు తమవద్దలేదని అన్నారు. పై రాయబారవర్గంలో సర్వ శ్రీ పి.బి. ముత్తారావు, ఎ. బాబూరావు, యమ్. వీరభద్రరావు, ఎ.వి. సుబ్బారావు, టి. రామమూర్తి, బి.యల్. ఠాగూర్‌గార్లు పాల్గొన్నారు.

**సంతాపం :** యు. టి. యఫ్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ అలంక బాబూరావు గారి తండ్రి శ్రీ భోగేను గారు 18-2-77న అనకాపల్లిలో మరణించారు. ఆయన మృతికి సంతాపసూచకంగా అనకాపల్లి బట్టల వర్తకులు ఏప్రియల్ 19న దుకాణాలు మూసివేశారు. శ్రీ బాబూరావు కుటుంబానికి రాష్ట్రకమిటీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

# కొల్లాపూర్‌లో విద్యాగోష్ఠి

మహబూబ్‌నగర్ జిల్లా, కొల్లాపూర్‌లో సమితిశాఖ పక్షాన శ్రీ జంబులయ్యగారి అధ్యక్షతన 17-4-77న అత్యుత్సాహ పూరితవాతావరణంలో విద్యాగోష్ఠి జరిగింది. అచ్చంపేట, అలంపూర్, వనపర్తి, నాగర్ కర్నూల్, కల్వకుర్తి తాలూకాల నుండి పలువురు ఉపాధ్యాయులు ఆ గోష్ఠికి హాజరయ్యారు. మొదట ఇటీవల మరణించిన ప్రముఖులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటింపబడింది. పిదప జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. విజయకుమార్ కృషిని వేదిక ప్రవేశపెట్టారు. పిదప తాలూకా కన్వీనింగ్ బాడీ అధ్యక్షులు శ్రీఆర్. రామిరెడ్డి తాలూకా నివేదిక సమర్పించారు.

విద్యాగోష్ఠిని ప్రారంభిస్తూ శాసన మండలి సభ్యుడు శ్రీ యం. మాధవరావు నేటి విద్యావిధానం ప్రత్యామ్నాయ విద్యావిధానాన్ని వివరిస్తూ జాతిని జాగృతం చేసే విద్యావిధాన అవసరాన్ని ఉద్ఘాటించారు. రాష్ట్రసంఘ అధ్యక్షులు శ్రీ కె. నారాయణరావు పటిష్ఠమైన సంఘ నిర్మాణం ద్వారా మాత్రమే సమస్యల్ని పరిష్కరించుకోగలమని వక్కాణించారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీ యం. నరహరి ఉపాధ్యాయ ఉద్యమాల చరిత్ర వివరించారు. జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ కె. రాంరెడ్డి జిల్లాలో ఉద్యమ నిర్మాణాన్ని గురించి ప్రసంగించారు.

పిదప జి. ఓ. 429 ని పూర్తిగా రద్దుచేయాలని, నిర్బంధ రిటైర్ మెంటుకు గురయిన వారిని మళ్ళీ వుద్యోగాల్లో నియమించాలనీ, సెలక్షన్ గ్రేడ్ అన్ని కేడర్లకు కల్పిస్తూ 1976 వరకుగలపోష్టుల్ని విడుదలచేయాలనీ. ఉపాధ్యాయుల సర్వీసు వెంటనే క్రమబద్ధం చేయాలనీ పాఠశాలలో ఖాళీపోష్టులు వెంటనే భర్తీచేయాలనీ సమావేశం వివిధ తీర్మానాల్ని ఆమోదించింది. తదనంతరం శ్రీ యల్. నాగిరెడ్డి గారి వందన సమర్పణతో విద్యాగోష్ఠి ముగిసింది. పర్యవసానంగా జిల్లాలో యు. టి. యఫ్. యెడ అపూర్వ ఆదరణ సంచలనం కలగటమే గాక యువకులనేకులు కార్యకర్తలుగా ముందుకు వచ్చారు.

**సమితిలో రాయబారాలు :** కొల్లాపూర్ సమితిలో 18-4-77న, తిరిగి 25-4-77న అధికారుల్తో సమస్యలపై రాయబారాలు నిర్వహింపబడ్డాయి. మొదటిసారి శాసనమండలి సభ్యులు శ్రీ యం. మాధవరావు, రాష్ట్ర నాయకులు శ్రీ కె. నారాయణరావు, శ్రీ ఎం. నరహరి, జిల్లా అధ్యక్షుడు శ్రీ కె. రాంరెడ్డి ఇతర స్థానిక కార్యకర్తలు, రాయబారంలో పాల్గొన్నారు. రెండవసారి సమితి శాఖ కార్యదర్శి శ్రీ డి. వెంకటరెడ్డి జిల్లా నాయకులు శ్రీ ఎల్. నాగిరెడ్డి, శ్రీ ఆర్. రాంరెడ్డి బి. డి. ఓ గారిని కలిసి సమస్యలపై చర్చించారు. పర్యవసానంగా సి.డి. ఎమౌంటు సకాలంలో పంపనందున రిజర్వు బ్యాంకువారు ఫైన్ వేశారనీ, అది త్వరలో చెల్లించి వారి

సొమ్మును వారి ఖాతాలలో జమ చేస్తామనీ, కల్వరాల టీచర్ల సి. డి వివరాలు జడ్. పి కి పంపి వారి మొదటి వాయిదా చెల్లింపుకు ప్రయత్నం చేస్తామనీ, జనరల్ ప్రావిడెంట్ ఫండు సభ్యుల ఖాతాలో ప్రతినెలా అకౌంటులు పంపుతున్నామనీ, కాని వారి కార్యాలయంలో జాప్యం జరుగుతున్నదనీ, ఆ విషయం యల్. యఫ్ అఫీసర్ గార్కి లెటర్లు పెట్టామనీ. కుటుంబ సంక్షేమపథకం కార్డులు త్వరలో ప్రింటుచేసి అందజేయగలమనీ, మెటర్నటీలీవు, ఇంక్రిమెంట్ ఎరియర్స్ త్వరలో పరిష్కరిస్తామని, బదిలీల విషయం స్పెషల్ ఆఫీసర్ గార్కి లెటర్స్ పెడతామని, సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తామని శ్రీ బి.డి.ఓ గారు జవాబులిచ్చారు.

**జిల్లాపరిషత్తులో రాయబారాలు :** 18-4-77 న మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ అధికారులలోకూడా రాయబారాలు సాగింపబడినవి. వివరాలు రాగానే టీచర్ల సర్వీసు క్రమబద్ధం చేస్తామని, సీనియారిటీలిష్టులు ప్రకటించిన వెంటనే, సెలక్షన్ గ్రేడ్, ప్రమోషన్లు ఇస్తామని, టి. టి. ఎ, ఇంక్రిమెంట్లు బకాయిలు త్వరలో చెల్లిస్తామనీ, ఖాళీ పోష్టులు నింపటం, అక్రమ బదిలీలు, శ్రీశైలం ప్రాజెక్టు నీటిమునక ప్రాంతాల టీచర్లను స్వస్థలాలకు బదిలీ విషయం జూన్‌లోపల నిర్ణయాలు తీసుకొంటామని పరిషత్తు విద్యాధికారి హామీలిచ్చారు. తర్వాత డి.యి.ఓ.గారి ఆఫీసులో మేనేజర్ గారిని కలసి శ్రీ దొడ్డప్ప తొలగింపు విషయం వెంటనే పరిష్కరించాలని కోరేరు.

ఈ విధంగా మహబూబ్ నగర్ జిల్లాలో సమస్యా పరిష్కార ప్రయత్నాలద్వారా, విద్యాగోష్ఠులద్వారా ఐక్యఉద్యమ పటిష్ఠతకు కార్యకర్తలు నిర్విరామ కృషిసాగించటం జరిగింది.

**కృష్ణాజిల్లా శాఖ :** 7. 4. 77న జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఏసురత్నం డి. యి. ఓ గార్ని కలిసి రాయబారం జరిపేరు. ఫలితంగా మే నెలలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తామని, ఎయిడెడ్ టీచర్ల గత నాల్గునెలల జీతాలు పంపేమని, మొవ్వసమితి బి. డి. ఓ శ్రీ యన్. సాంబశివరావు జీతం ఎందుకు బట్వాడాచేయలేదో తెలుసుకొంటామనీ అన్నారు. తర్వాత యల్.ఐ.సి. ఆఫీసుకుచెందిన క్లయిమ్స్ సూపరెండెంట్ గార్ని కలిసి తేలప్రోలులో మరణించిన శ్రీ జి. వెంకటేశ్వరరావుగార్కి యల్. ఐ. సి మొత్తాన్ని వెంటనే బట్వాడా చేయాలని కోరగా యీ నెలాఖరులోగా పంపుతామనటం జరిగింది.

**కైకలూరు :** 9-3-77న కైకలూరు సమితి నూతన కౌన్సిల్ సమావేశం కోరుకొల్లులో శ్రీ బి వి. సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ పి.డి.విక్టర్ సమితిలో జరిపిన సంఘ కృషి వివరించారు. శ్రీ యం. ఏ. సురత్నం జిల్లాశాఖ తరవున హాజరై సమితిలో నూతనంగా శాఖను ఏర్పాటుచేస్తున్నందుకు కార్యకర్తల్ని అభినందించారు. ఆ రోజునే సమితి అధికారులతో జరిపిన రాయబార వివరాల్ని తెలియజేశారు. పిదప అధ్యక్షులుగా,శ్రీ వి.వి.రాధాకృష్ణమూర్తి,ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు జి. జక్రయ్య, సి. హెచ్. సూర్యనారాయణ, బి.వి. సుబ్బారావు, టి.వి. పాల్ బాబుగార్లు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పి.డి. విక్టర్, కార్యదర్శులుగా శ్రీయుతులు యస్. జాన్‌మతూషల్, ఎ. ప్రసాదరావు, పి. సలాధియల్, కె. జాన్సన్ గార్లు మరి 7 మంది జిల్లా కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యత్వాన్ని ఇంకా విస్తృత పరిచి, పటిష్ఠ సంఘ నిర్మాణానికి కార్యకర్తలు ప్రతినబూనారు.

**జహీరాబాద్ శాఖ :** మెదక్ జిల్లా, జహీరా బాద్ శాఖ సమావేశం 30-3 77 న శ్రీరామాచారి (కన్వీనర్) అధ్యక్షతన జరిగింది. హైదరాబాద్ జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ మార్క్ దానికి హాజరై సందేశమిచ్చారు. పిదప శ్రీ టి. డి. గోపాలన్ అధ్యక్షులుగా శ్రీ ఎన్. రామాచారి కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. సంఘకృషిద్వారా 1-4-77 న మెథడిస్టు రూరల్ హైస్కూలు టీచర్ల ఫిక్సేషన్ ఎరియర్స్ మొత్తం డబ్బు, సి. డి. వాయిదా సొమ్ము మేనేజిమెంటు ఇవ్వటం జరిగింది.

**నక్రేకల్లు సమితి :** నల్లొండజిల్లా, నకిరేకల్లుసమితి సమావేశం 24-4-77న శ్రీ కు. శివారెడ్డిగారి అధ్యక్షతన స్థానిక పాఠశాలలో జరిగింది. దాదాపు 35మంది ప్రతినిధులు హాజరయ్యారు. శ్రీ జానయ్యగారు స్వాగతం పలికిన పిదప నల్లగొండ సమితి అధ్యక్షులు శ్రీ కృష్ణారెడ్డి సందేశమిచ్చారు.సమితి కార్యదర్శి శ్రీ ఏసు నాథం సమితిలో యు.టి.యఫ్ కృషిద్వారా జీతాలకు ఇతర పనులకు ముడిపెట్టి జీతాలనాపే విధానాన్ని నిరోధించామనీ, మొదటి తేదీన జీతాలు పొందుతున్నామనీ, కంటింజెన్సీ రొఖ్ఖంగా చెల్లించేట్లు హామీ పొందామనీ వివరించారు. జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ పి. కృష్ణమూర్తి, రాష్ట్రకార్యదర్శి శ్రీ యం. నరహరి సందేశాలిస్తూ రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని సమీక్షించారు.

శాసన మండలి సభ్యులు శ్రీ యం. మాధవరావు గారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 30 ఏండ్లు గడిచినా మన జీవితాలను , దేశావసరాలను, తీర్చిదిద్దే విద్యను ప్రభుత్వం సాధింప లేక పోగా బానిస విద్యావిధానం ఇంకా కొన సాగుతున్నదనీ, అనేక మంది మేధావులు గుర్తింపు లేనందున పొట్ట చేతో పట్టుకొని పరదేశాలకు పోవలసిన దుస్థితి ఏర్పడిందని పాఠ్యాంశాలూ ప్రణాళికలూ ఉపాధ్యాయుల సహకారంతో రూపొందించి విద్యాప్రగతి సాధించాలనీ, దానికిఐక్య ఉద్యమం నడుం కట్టాలని ప్రబోధించారు. పిదప శ్రీ జి. విశ్వనాథంగారు ప్రవేశపెట్టిన 11 సమస్యలపై చర్చలు జరిగి తీర్మానాలు ఆమోదించారు. తరువాత అధ్యక్షులుగా శ్రీ కె. శివారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ సి. జానయ్య, కార్యదర్శులుగా శ్రీ కె. భిక్షపతి, శ్రీ కె. లింగయ్య, జిల్లాకౌన్సిలర్స్‌గా శ్రీ జి. విశ్వనాథం, శ్రీ సి. హెచ్: వెంకటయ్యగార్లతో సమితి కార్యవర్గం ఎన్నికయింది.

## అక్రమ బదిలీ దుష్ఫలితం

నల్లగొండ జిల్లా పరిషత్తులో గతసంవత్సరం అక్రమంగా బదిలీ చేయబడిన శ్రీ కె. భాష్యకాచార్యులు (కొంపెల్లి) ఎన్ని విన్నపాలు చేసుకొన్నా అధికారులు వినలేదు. ఫలితంగా కొత్త చోట డ్యూటీలో చేరేడు. అక్కడ సరుబాటులేక, వైద్యసదుపాయం అందించలేక 2 సం. ల పిల్లవాణ్ణి కోల్పోయాడు.

మిగతా కుటుంబ సభ్యులుకూడా రోగగ్రస్తులుకాగా బదిలీ చేసిన కామందులవారు 6మాసాలయినా ఇవ్వవలసిన టి టి.ఎ.లు ఇవ్వనందుకు నిరసగా జిల్లాపరిషత్ ఆఫీసుముందు తనకుటుంబ సభ్యులతో నిరసన వ్రతం పూనుటకై స్పెషల్ ఆఫీసర్‌గారికి నోటీసు యిచ్చారు. సమస్య తీవతరం కాకముందే ఆయనకు న్యాయం కలుగజేయవలసిందిగా శ్రీ యమ్. మాధవరావు (యమ్. యల్. సి.) అధికారులకు విజ్ఞప్తిచేస్తూ లేఖవ్రాశారు. జిల్లా యు. టి. యఫ్.శాఖ ఆ సమస్యను వెంటనే పరిష్కరింప వలసిందిగా డిమేండ్ చేస్తున్నది.

**వర్ధన్నపేట సమితిశాఖ :** 3-4-77 సమితిశాఖా సమావేశం శ్రీ జి. భద్రయ్యగారి అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ యస్. భద్రయ్య నివేదిక సమర్పించిన పిదప ఉపాధ్యాయులందరికి ఇంటి అద్దె అలవెన్స్ ఇవ్వాలని, అన్ క్వాలిఫైడ్ అన్‌ట్రైన్డ్ టీచర్లకు వారి జీతాలపై ట్రయినింగ్ అవకాశం కల్పించాలనీ, స్వీపర్లకు కనీస జీతం రు. 150 గా నిర్ణయించాలనీ వివిధ తీర్మానాలు ఆమోదించారు.

**అనంతపురం జిల్లాశాఖ :** 17-7-77 న జిల్లాశాఖ పక్షాన శ్రీ కె. గంగాధరం, శ్రీ వై. వెంకటాచలంగార్లు జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన మెమోరాండంలోని విషయాన్ని పరిష్కరింప వలసిందిగా కోరుతూ జిల్లాశాఖ అధ్యక్షులు కె. గోవిందరెడ్డి, ప్రధానకార్యదర్శి ఎం. వెంకటసుబ్బయ్య విజ్ఞప్తి చేశారు. ఇండ్ల స్థలాల కేటాయింపు న్యాయంగా జరపాలనీ, అక్రమ బదిలీలు సరిజేస్తామన్న వాగ్దానం వెంటనే అమలు పరచాలనీ, 7 వ తరగతి కామన్ పరీక్షలకు హాజరైన వారికి టి.టి.ఎలు ఇవ్వాలనీ, హైయర్ ఫారమ్స్ బోధించు గ్రేడ్ II పండితులకు రు. 10 ల అలవెన్సు ఇవ్వాలనీ, బాల్వాడీటీచర్లకు ప్రభుత్వ జి.ఓ. ప్రకారం సెకండరీగ్రేడ్ స్కేలు ఇప్పించాలనీ, ఉపాధ్యాయ భవన్ పాలకవర్గాన్ని ప్రజాస్వామ్యయుతంగా ఎన్నిక చేయాలనీ, తాడిపత్రి సమితి చందన్ యు.పి. స్కూలు హెడ్మాష్టర్ తనఅసిస్టెంట్ శ్రీమతి బి.సరోజమ్మగారి జీవితాన్ని ఫోర్జరీ సంతకం జేసిన విషయం 1967 లో రుజువై ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తెచ్చినా ఆసమస్య అలాగేవుంచారనీ దాన్ని శక్షణం పరిష్కరించాలనీ, మడకసిరసమితి జూనియర్ డిప్యూటీ ఇనస్పెక్టర్ లంచగొండితనం ఆపాలనీ, ధర్మవరం మునిసిపల్ టీచర్ శ్రీమతి జి.విజయలక్ష్మిగారికి శలవు అనంతరం పోస్టింగ్ ఇచ్చేందుకు జరుపుతున్న జాప్యాన్ని నివారించి వెంటనే పోష్టింగ్ ఇవ్వాలనీ, మొత్తం 27 సమస్యల్ని కలెక్టర్‌గారి దృష్టికితెస్తూ పరిష్కరింప వలసిందిగా ఆ మెమోరాండంలో కోరటం జరిగింది.

జిల్లాశాఖ విస్తృత సమావేశం 16-4-77న రాష్ట్రసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. సుబ్బరాజుగారి అధ్యక్షతన జరిగింది. జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. వెంకటసుబ్బయ్య ఉద్యమ రిపోర్టు ఇచ్చారు. దానిలో ఇండ్లప్లాట్ల కేటాయింపు సమస్య వివరిస్తూ వాస్తవంగా ఎంతో ఖర్చుపడిన అర్హులైన టీచర్లకు ఇండ్లప్లాట్లు లభించలేదనీ, దానికి ప్రత్యక్షచర్యలు కోర్టుచర్యలు ప్రభుత్వ స్థాయిలో పోరాటాలు జరపాల్సిన సమయం ఆసన్నమైనదని దానికిసిద్ధం కావల్సిందనికార్యకర్తల్ని కోరారు.పిదప శ్రీ కె. రామమూర్తి, శ్రీ నారప్పగార్లు సందేశాలిచ్చారు జిల్లాలో ఉద్యమ పటిష్టతకు కార్యకర్తల నిర్ణయానంతరం రాష్ట్ర కౌన్సిలర్‌గా శ్రీ బి. వెంకటసుబ్బయ్యగారు ఎన్నికయ్యారు.

**కూడేరు సమితి శాఖ:** అనంతపురం జిల్లా,కూడేరు సమితి టీచర్ల విస్తృత సమావేశం 17-4-77 శ్రీ బి. వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ పి. వి. సుబ్బారావుగారి సందేశం పిమ్మట అధ్యక్షులుగా శ్రీ డి. వి. రమణ, ఉపాధ్యక్షులుగా శ్రీ యం యు సదావయ్య, శ్రీ యం రామప్ప, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బి నీలకంఠేశ్వర్లు కార్యదర్శులుగా శ్రీ పి అశ్వత్థమరాజు, శ్రీ యం యల్ నరసింహారావు, మరి 6 మంది కార్యవర్గ సభ్యులుగా సమితి యు. టి. యఫ్. శాఖ ఏర్పాటయింది.

